


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 26-07-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 275 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# అసెంబ్లీలో నీళ్ల యుద్ధం

- తెలుగువారంతా కలిసికట్టుగా ఉండాలి
- తెలంగాణతో సఖ్యతతో ఉండటం అవసరం
- భవిష్యత్తులో నీటి యుద్ధాలు వచ్చే పరిస్థితి..
- ఇపుడు భావితరాల కోసం ఆలోచించాలి
- తెలుగు రాష్ట్రాల మధ్య ఇచ్చిపుచ్చుకొనే ధోరణి అవసరం
- గోదావరి జలాలపై సీఎం వైఎస్ జగన్

అమరావతి: రాష్ట్రానికి మంచి జరగాలనే ఆరాటంతోనే తాము నిర్ణయాలు తీసుకుంటున్నామని, మన రాష్ట్రానికి మంచి జరగదు అనుకుంటే.. అలాంటి నిర్ణయాన్ని కచ్చితంగా తీసుకోబోమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గోదావరి జలాల వినియోగంపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా వైఎస్ జగన్ సుదీర్ఘంగా ప్రసంగించారు. గోదావరి జలాల తీరుతెన్నులు, గోదావరి నీళ్లు రాష్ట్రంలోకి ఎలా ప్రవేశిస్తాయి? ఎన్ని వస్తున్నాయి? అందులో ఎన్ని ఉపయోగపడుతున్నాయి? అన్నది సీఎం వివరించారు. గోదావరి జలాలను రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున 120 రోజులపాటు శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు తరలించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 480 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వస్తాయని, దీనివల్ల ఆంధ్రప్రదేశ్ రైతులూ, ప్రజలూ బాగుపడతారని, సాగునీటి, తాగునీటి ఇబ్బందులు తీరుతాయని వివరించారు. నది జలాల పంపిణీ విషయంలో నీళ్లురావు అనుకుంటే ఇద్దరు సీఎంలు ఎందుకు ముందడుగు వేస్తారని ఆయన అన్నారు. ఈ విషయంలో ప్రతిపక్షం ఇచ్చిన సలహాలు కూడా తీసుకుంటామని చెప్పారు. భావితరాల కోసం ఆలోచించే తాము అవసరమైన నిర్ణయం తీసుకుంటున్నామని తెలిపారు.

గోదావరి నదిలో నాలుగు పాయలుంటే.. అందులో మూడు పాయలు తెలంగాణను దాటుకొని.. ఆంధ్రలోకి ప్రవేశిస్తాయని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. గోదావరి నదికి చెందిన ఒక పాయ నాసిక్ నుంచి తెలంగాణలోకి ప్రవేశిస్తుందని, ఈ పాయ ద్వారా గోదావరి మొత్తం ప్రవాహంలో 22.23శాతం తెలంగాణకు వస్తాయని వివరించారు. అయితే, ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక చిన్న, చిన్న డ్యాములు కట్టుకుంటూ పోతుండటంతో ఈ పాయ మీద ఆధారపడిన తెలంగాణలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు నీళ్లు రాని పరిస్థితి నెలకొందని, ఈ ప్రాజెక్టు కోసం కాళేశ్వరం నుంచి రివర్స్ పద్ధతిలో నీళ్లు తరలించుకొని పోతున్నారని సీఎం వైఎస్ జగన్ వివరించారు.

గోదావరి నదిలోని రెండో పాయ ప్రాణహిత నది అని.. ఇది కూడా తెలంగాణలోకి ప్రవేశిస్తోందని వివరించారు. ఈ ప్రాణహిత సబ్ బేసిన్ ద్వారా గోదావరి మొత్తం ప్రవాహంలోని 35.46శాతం నీళ్లు వస్తాయని, గోదావరి పూర్తి నీటిలో దాదాపు 36శాతం ఈ పాయ నుంచే ప్రవహిస్తాయని వివరించారు.



ఇక మూడో పాయ అయిన ఇంద్రావతి సబ్‌బేసిన్ కూడా తెలంగాణలోకే ప్రవేశిస్తుందని, అది మొత్తం ప్రవాహంలో దాదాపు 23శాతం ఉంటుందని వివరించారు. గోదావరి నదిలోని నాలుగు పాయల్లో తరువాయి 2లో..

## అంతంకాదిది.. ఆరంభం మాత్రమే

### స్పీకర్ ఏకపక్ష వైఖరి వీడాలి .. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు



అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబు అధ్యక్షతన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురువారం ఉదయం అసెంబ్లీ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. తమ సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సభను నడిపించేది స్పీకరా? లేదా ముఖ్యమంత్రా? తరువాయి 2లో..

## ఏపీకి పన్ను రాయితీ సాధ్యం కాదు

### కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ



దిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా పన్ను రాయితీలు ఇవ్వడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వైకాపా ఎంపీ అవినాశ్ రెడ్డి లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ మేరకు సమాధానమిచ్చారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే వాటిని దేశవ్యాప్తంగా అమలు చేయడం మినహా ఒక రాష్ట్రానికి ప్రత్యేకంగా చేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల వృద్ధి జరగలేదు. అంతేగాక నిరుద్యోగ సమస్య కూడా విపరీతంగా ఉంది. నాటి ప్రధాని హామీ ఇచ్చిన ప్రకారం ప్రత్యేక హోదా ఇంకా రాలేదు అని అవినాశ్ రెడ్డి లోక్‌సభలో గుర్తుచేశారు. కనీసం ఏపీకి పన్ను రాయితీలు, తరువాయి 2లో..

## సీఎం జగన్‌ను కలిసిన ఆస్ట్రేలియన్ ప్రతినిధుల బృందం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సూసన్ గ్రేస్ మర్యాదపూర్వకంగా కలిశారు.

గురువారం అసెంబ్లీలోని ముఖ్య మంత్రి ఛాంబర్‌లో వైఎస్ జగన్‌తో సూసన్ గ్రేస్ నేతృత్వంలో వివిధ రంగాలకు చెందిన 22మంది ప్రతినిధులు భేటీ అయ్యారు. గనులు, ఇంధనం, లిథియం బ్యాటరీల తయారీ, విద్య, లాజిస్టిక్స్, విమానాశ్రయాల నిర్వహణల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. రెండురోజులపాటు రాష్ట్రంలో పర్యటించిన ఆస్ట్రేలియా బృందం వివిధ శాఖల మంత్రులను, కార్యదర్శులను, పారిశ్రామికవేత్తలను కూడా కలుసుకుంది. పారిశ్రామిక రంగం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆస్ట్రేలియన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అందిస్తున్న పారదర్శక పాలన, పారిశ్రామిక రంగానికి మరింత మేలు చేస్తుందని ఆస్ట్రేలియన్ బృందంతో సీఎం వ్యాఖ్యానించారు. కాలుష్యం తగ్గించడానికి, మెరుగైన రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడానికి ఆసక్తితో ఉన్నామని, దానిపై ఆలోచన చేయాలని సీఎం కోరారు.

## జగన్.. కేసీఆర్‌కి అమ్ముడుపోయారు

### టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



అమరావతి: సీఎం జగన్ ప్రసంగం కేసీఆర్‌కి అమ్ముడుపోయినట్లుగా ఉందని టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ ఆరోపించారు. రాష్ట్రాన్ని విడదీసిన కేసీఆర్.. జగన్‌కు ఎలా మంచివాడయ్యారు?, పట్టిసీమను వ్యతిరేకించిన కేసీఆర్.. జగన్‌కు మంచివాడా ? ఎన్నికల సమయంలో వీరి మధ్య ఉన్న క్విడ్‌ప్రోకో ఏంటి? అని ప్రశ్నించారు.

సీక్రెట్ ఓటింగ్ పెడితే 150 మంది వైసీపీ ఎమ్మెల్యేలు కూడా.. జగన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టు పెట్టవద్దన్నందుకు.. తమను సభ నుంచి సస్పెండ్ చేశారని విమర్శించారు.




గవర్నర్‌ను కలిసిన మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బృందం

వార్త 8లో..

## జషిత్ కిడ్నాప్ కథ సుఖాంతం



మండపేట: ఇటీవల కిడ్నాప్‌కు గురైన జషిత్ క్షేమంగా ఇంటికి చేరాడు. వివరాల్లోకి వెళితే.. తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని లక్ష్మీనగర్ కాలనీ అపహరణకు గురైన నాలుగేళ్ల బాలుడు జషిత్ పోలీసుల వెతుకులాటతో భయపడిపోయిన దుండగులు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో రాయవరం మండలం కుతుకులూరి శివారులోని ఇటుకబట్టి వద్ద వదిలి వెళ్లారు. చిన్నారి ఏడుపు విని అక్కడి కూలీలు జషిత్‌ను చేరదీశారు. రాత్రంతా తమ వద్దే ఉంచుకున్నారు. ఆకలితో ఉన్న చిన్నారికి ఫలహారం పెట్టి చిన్నారి తండ్రికి సమాచార మందించారు. వీడియో కాల్ ద్వారా జషిత్‌ను నిర్ధారించుకున్న ఆయన తండ్రి తరువాయి 2లో..



# బట్వాడు లేక ఉపాధి కూలీల విలవిల



అనంతగిరిః మండలంలో మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పనిచేసి సుమారుగా ఆరు నెలలు కావస్తున్నా బట్వాడు పోస్టల్ శాఖ వారు చేయకపోవడంతో కూలీలు కనీస అవసరాలు తీర్చుకోలేకపోవుచున్నామని ,అలాగే పిల్లలకు పాటసాలలో పంపించలేని దుస్థితి ఏర్పడిందని, కనీసం అనారోగ్యం తో భాధ పడి వుండల తప్ప వైథ్యం నకు చేయించు కోవడానికి చిల్లిగవ్వ లేదని చావు వస్తే చచ్చిపోవడం తప్ప వేరే దిక్కు లేదని ఉపాధి కూలీలు వాప్ అవుతున్నారు.అయితే ఇరువుపొరుగు వారికి అప్పు అడగలన్న అందరి పరిస్థితి ఒకేలా ఉండడం అప్పు పుట్టక నానావస్థలు పడుతున్నామని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు టోకురు పంచాయతీ బలియగూడా కొత్తవలస దొరగుడా గ్రామలకైతే ఈ ఏడాది కూలి డబ్బులు ఇప్పటికి చెల్లించడం లేదని పోస్ట్ మాస్టర్ కొత్తవాడు కావడంతో చురుకుగా బట్వాడు చేయలేక పోతున్నాడని కొన్ని గ్రామాలకు బట్వాడు చేసిన అరకొరగా చెల్లించి చేతులు దులిపేస్తున్నారని ఏమని అడుగుతే మిగులు సొమ్ము వచ్చే నెల ఇస్తాననిఅలాగే కూలీలు మీ మీద పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం అంటే ఎవరికి చెప్పిన భయం లేదని నేను కేంద్ర ప్రభుటే ఉద్యోగినని సదరు పోస్టుమాస్టర్ ఎదురు సమాధాన ఇస్తున్నారని దీనితో కూలీలు బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్ధం కాక ఎంత కష్ట మైన భరించి మౌనంగా ఉండిపోతున్నామని కూలీలు అంటున్నారు,ఇప్పుడైనా జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు ఇకనైనా కళ్ళు తెరచి కూలీలకు సహకారించి సకాలంలో బట్వాడు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడటం, ప్రోత్సహించడం చేస్తే చర్యలు

**నర్సీపట్నం టౌన్ సిఐ లక్ష్మణరావు**

నర్సీపట్నం : కళాశాలలో ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ చేయడం, ప్రోత్సహించడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం టౌన్ సిఐ లక్ష్మణరావు హెచ్చరించారు. గురువారం నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి విభాగం ఆధ్వర్యంలో రక్షణ చట్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పార్లమెంటు 2013లో చేసిన చట్టం వలన మహిళలకు మరింత రక్షణ కలిగిందని, కాబట్టీ మహిళలు ఈ విషయంలో అవగాహన పెంచుకొని ఎక్కడికక్కడ తమ సమస్యలు పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలన్నారు. దీని కోసం ప్రభుత్వం ఇటీవల శక్తి టీమ్‌లను ఏర్పాటు చేసిందని, ఈ టీములు కళాశాలలు, బస్టాండ్, సినిమా థియేటర్లు వద్ద అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థినిలకు ఏమైనా సమస్య ఉంటే వెంటనే 6309917171 కాల్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.నగేష్‌కుమార్, బిఎస్‌ఆర్ శర్మ, బి.లక్ష్మణ్ రావు, కెసిహెచ్.వాణి, కె.మంగతల్లి, శక్తి టీం ప్రతినిధులు పి.పార్వతీదేవి, హారిక, ఎస్.కృష్ణవేణి, డి.కృష్ణవేణి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర వస్తువుల అందుచేత



యానాం : ఇటీవల స్థానిక ప్రాన్స్ తప్ప లో అగ్ని ప్రమాదానికి గురై పూరి తాటాకు ఇళ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన అగ్నిప్రమాద బాధితులకు గురువారం నిత్యావసర వస్తువులు అందజేసిన ఎన్ఆర్ కాంగ్రెస్ నాయకులు .

ఈ సందర్భంగా బాధితులను పరామర్శించి నిత్యావసర వస్తువులు అయిన బట్టలు ,ఇతర నిత్యావసర వస్తువుల అందజేశారు.ఈ కార్యక్రమంలో యానం ఎన్ ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లాడి సామ్యుల్ ,శ్రీమంతుల శ్రీధర్ ,సుధా భూషణం ,సబి తి శ్రీనివాస్ ,మల్లం శ్రీనివాస్ ,యాల జీవన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

# అరబిందో కార్మికుల భిక్షాటన



రణస్థలం. : అరబిందో కార్మికుల చార్టర్ ఆఫ్ డిమాండ్స్ కోసం పైడి భీమవరంలో భిక్షాటన కార్యక్రమం జరిగింది. గురువారం పైడి భీమవరం గ్రామంలో అరబిందో కార్మికుల చార్టర్ ఆఫ్ డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పైడిభీమవరంలో భిక్షాటనతో కార్మికులు వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ అరబిందో యాజమాన్యం చార్టర్ ఆఫ్ డిమాండ్లు పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికుల శ్రమతో కోట్లాది రూపాయలు లాభాలు అర్జిస్తున్న అరబిందో యాజమాన్యం కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమని విమర్శిం చారు. యాజమాన్యం వేతనాలు పెంచకపోవడంతో కార్మికుల కుటుంబాలు అర్థాకలితో ఘోషిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అరబిందో కార్మికుల డిమాండ్లు పరిష్కారానికై పైడిభీమవరంలో జూలై 31న బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. నర్సింగరావు గారు హాజరు కానున్నారని అన్నారు. పరిశ్రమ ప్రారంభం నుంచి గత 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను నేటికీ పర్మినెంట్ చేయకుండా యాజమాన్యం తీవ్రంగా దోపిడీ చేస్తుందని విమర్శిం చారు. కాంట్రాక్టు కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పవర్ ప్లాంట్, కాంటీన్ పనిచేస్తున్న కార్మికులపై యజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. పరిశ్రమలో పనిచేసి మృతి చెందిన కార్మికులు సుమారు 200 మందికి యాజమాన్యం నేటికీ గ్రాట్యుటీ చెల్లించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అరబిందో యాజమాన్యం ఇప్పటికైనా మొండి వైఖరి విడనాడి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.చార్టర్ ఆఫ్ డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని, పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.తేజేశ్వరరావు, సి.హెచ్.అమ్మన్నాయుడు అరబిందో ఫార్మా వర్కర్స్ యూనియన్ నాయకులు కె. గురునాయుడు, ఎల్. గంగరాజు, ఏ.ఆనంద్, ఎమ్.సూర్యారావు,సి.హెచ్. నర్సింహులు, టి.శంకరరావు, తపస్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

# అర్డీఓ తేజ్ భరత్ మండల సందర్శన



పరవాడ: మండలాన్ని గురువారము అర్డీఒ తేజ్ భరత్ సందర్శించారు. దీంట్లోబాగంగా తాడి,మంత్రిపాలెంలోగల స్థలాలును అర్డీవో సందర్శించారు. తాడిరెవిన్యూ లంకెలపాలెం నుండిఅనకాపల్లివెళ్ళేమార్గమద్యలో సాలాపువానిపాలెం వద్ద సర్వేనెంబర్ 11లో హెచ్ పిసి యల్ బంక్ మరియు కాలువలు నిర్మాణంకోసం స్థలాన్నిపరిశీలించారు. మంత్రిపాలెం ౦విన్యూ పరిదిలో వున్న సర్వే నెంబర్ 234/14వున్న 22సెంట్లు స్థలాన్ని పరిశీలించారు.అనంతరము తహశీల్దార్ గంగాదర్ రావును వాటిస్తిథిగతులును అడిగి తెలుసుకున్నారు. అనంతరము పూర్తి విచారణచేసి తదుపరి నివేదుకును అందించాలనీ తహశీల్దార్ ను అదేశించారు. అనంతరము స్దానిక తహశీల్దార్ కార్యలయంలో అర్డీఓ తేజభరత్ అదికార్లుతోసమావేశాన్ని ఏర్పాటుచేసారు. ఈకార్యక్రమంలోడిప్యూటి తహశీల్దార్ వరహలురావు, అర్ ఐలు పి.రామారావు, జి.సత్తిబాబు,విఅర్వోలు తథితర్లు పోల్గోన్నారు.

# ప్రభుత్వ పథకాలు పొందిన వారు ప్రభుత్వ పాఠశాలలో చదివాలి



మాకవరపాలెం : ప్రభుత్వ పథకాలు పొందే తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాకవరపాలెం ప్రాధమిక పాఠశాల(మెయిన్) ప్రధానోపాధ్యాయులు ఎం.శేషగిరిరావు అన్నారు. గురువారం ప్రభుత్వం సరఫరా చేసిన ఒక జత యూనిఫాంను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మఒడి పథకం ద్వారా లబ్ధిపొందే వారు, ఇతర ప్రభుత్వాలు పొందే వారి పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ బడిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విశాలమైన గదులు, ఒత్తిడి లేని చదువు, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తారన్నారు. త్వరలో అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థి తల్లికి రూ.15వేలు అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో గ్రంథాలయాలు, ఇంగ్లీషు మీడియం కూడా ప్రవేశపెట్టనున్నారన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఎప్పుడైన, ఏ తరగతిలోనైనా, ఎటువంటి ఫీజు లేకుండా చేరవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎ.లక్ష్మణరావు, బి.ఉషారాణి పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రహీమ్

కోటవురట్ల : చినబొడ్డేపల్లి శివారు విశ్వనాథపురం వద్ద గురువారం ఆయిల్‌ఫామ్ రైతులతో మైక్రో ఇరిగేషన్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రహిమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతు సూక్ష్మ నీటి సాగు విధానం అవలంభించుకొని డబ్బు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సోమశేఖర్, ఉద్యానవన అధికారి ఉమామహేశ్వరరావు, పలువురు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వినతులపై సానుకూల ధృక్పదం కావాలి - డిఆర్‌ఓ వెంకటరావు




విజయనగరం : స్పందన కార్యక్రమంలో వచ్చిన వినతులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాటికి సమాధానం ఇవ్వాలని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు. అర్జీదారునితో నేరుగా మాట్లాడి వారి సమస్య పరిష్కారం అయినదీ లేనిదీ తెలుసుకోవాలని అన్నారు. స్పందన వినతుల నమోదు , సంబంధిత శాఖలకు పంపించడం జరిగిందని ఈ మేరకు శిక్షణ కార్యక్రమం అధికారులకు నిర్వహించారు. అర్జీని తిరస్కరిస్తే తగిన కారణం చూపాలన్నారు. సానుకూత దృక్పధంతో పరిష్కారం దిశగా ఆలోచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఆర్.సి.డిప్యూటి కలెక్టర్ కుముదిని సింగ్, వినతుల విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# అంతంకాదిది.. ఆరంభం మాత్రమే

అంటూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ఏకపక్ష వైఖరి వీడాలి అంటూ నినాదాలు చేశారు. తెదేపా శ్రేణులపై దాడులు అరికట్టాలని ఆందోళన చేపట్టారు. అసెంబ్లీ ఆవరణ నుంచి శాసనసభ వరకు ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అధినేత చంద్రబాబు, లోకేష్, తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాలినడకన శాసనసభకు వెళ్లారు.

పోరాటాలను ముమ్మరం చేస్తాం..

ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా ర్యాలీ చేపట్టామని విపక్షనేత చంద్రబాబు తెలిపారు. సభలో పాలకపక్షం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, తనను తిట్టించేందుకే అధికార పార్టీ సభ్యులకు మైక్ ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా శ్రేణులపై ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. పోరాటాలు ఇంకా ముమ్మరం చేస్తామని, ఇది ఆరంభం మాత్రమేనని చంద్రబాబు వెల్లడించారు.

శాసనసభా.. లోటస్‌పాండా..!? టీడీఎల్పీ ఉపనేత రామానాయుడు

శాసనసభ ఓ లోటస్‌పాండ్‌లా తయారైందని టీడీఎల్పీ ఉపనేత రామానాయుడు వ్యఖ్యానించారు. ముఖ్యమంత్రి ఆదేశిస్తుంటే స్పీకర్ పాటిస్తున్నారని ధ్వజమెత్తారు. దిగువ స్థాయి ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తెస్తుంటే ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. తమ సస్పెన్షన్ రాజ్యాంగ విరుద్ధమని, తాము వాకౌట్ చేస్తామంటే సీఎం ఆదేశాల ప్రకారం సస్పెండ్ చేశారని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడుకి మైక్ ఇవ్వని సభను ఇంత వరకు చూడలేదని మండిపడ్డారు.

# అసెంబ్లీలో నీళ్ల యుద్ధం

మూడు పాయలు తెలంగాణను దాటిన తర్వాతే ఆంధ్రప్రదేశ్‌లోకి వస్తాయని వివరించారు. ఇక, శబరి సబ్ బేసిన్ నుంచి మాత్రమే మనకు నేరుగా ఆంధ్రప్రదేశ్‌లోకి నీళ్లు వస్తాయని, ఎగువన ఉన్న ఛత్తీస్‌గడ్, ఒడిశా మీదుగా వచ్చే ఈ పాయ.. గోదావరి మొత్తం ప్రవాహంలో కేవలం 12శాతం మాత్రమే ఉంటుందని వివరించారు.

తెలంగాణలో ఆశ్చర్యకరమైన పరిస్థితులు..

44 ఏళ్ల సీడబ్ల్యూసీ (సెంట్రల్ వాటర్ కమిషన్) డాటా ప్రకారం సగటు చూసుకుంటే ప్రాణహిత నది.. ప్రాణహిత సంగమం దాటిన తర్వాత కాళేశ్వరం వద్ద 1709 టీఎంసీల గోదావరి నీళ్లు ఉంటాయి. ఇక, ఇంద్రావతి నది సంగమమైన తెలంగాణలోని పేరూరు వద్దకు వచ్చేసరికి గోదావరి ఉధృతి 2,489 టీఎంసీలకు చేరుకుంటుంది. మన రాష్ట్రం విషయానికి వస్తే.. శబరి నది దాటి శబరి నది సంగమమైన పోలవరం వద్ద 3,082 టీఎంసీలు గోదావరి నీళ్లు వస్తున్నాయి. ఇందులో కిందకు వచ్చేవి కేవలం ఐదారు వందల టీఎంసీల నీళ్లు మాత్రమే.

ఈ ఐదారు వందల టీఎంసీల నీళ్లు మాత్రమే మన రాష్ట్రం ఆధీనంలో ఉన్నాయి. మిగిలిన గోదావరి నీళ్లు తెలంగాణ భూభాగం దాటుకొని మన ప్రాంతంలోకి ప్రవేశిస్తాయి. ఇదీ వాస్తవ పరిస్థితి. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి 450 టీఎంసీల నీళ్లు లిఫ్ట్ చేసుకొని వెళ్లిపోతున్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై.. పూర్తి కూడా అయింది. ఇక, కర్ణాటలో ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 514నుంచి 524 మీటర్ల ఎత్తుకు పెంచబోతున్నారు. ఎగువ రాష్ట్రాలు ప్రాజెక్టులు కట్టుకుంటూ పోతున్నా.. ఎవరు ఆపగలుతున్నారు?

కృష్ణానది ఎండమావి అయ్యే పరిస్థితి..

ఒకవైపు పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు కృష్ణా నది ఆయకట్టు పూర్తిగా ఎండమావి అయ్యే అవకాశం కనిపిస్తోంది. గత 47 ఏళ్ల సగటు చూసుకుంటే కృష్ణా నుంచి శ్రీశైలానికి 1200 టీఎంసీల నీళ్లు వచ్చేవి. కానీ, గత పది సంవత్సరాల్లో చూసుకుంటే అది 600 టీఎంసీలకు పడిపోయింది. ఇక, గత ఐదు సంవత్సరాలు చూసుకుంటే శ్రీశైలానికి కృష్ణా ప్రవాహం 400 టీఎంసీలకు పడిపోయింది. ఇక, ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 524 మీటర్లకు పెంచితే.. కర్ణాటక మరో 100కుపైగా టీఎంసీలను నిల్వ చేసుకోగలుగుతుంది. ఈ పరిస్థితుల్లో శ్రీశైలానికి 200 టీఎంసీల నీళ్లు కూడా వచ్చే పరిస్థితి ఉండదు. ఈ పరిస్థితుల్లో శ్రీశైలం ఎప్పుడు నిండుతుంది? ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు నీళ్లు ఎప్పుడు వెళుతాయి? నాగార్జున సాగర్‌కు ఎప్పుడు వస్తాయి? ఇది ఇది ఆలోచన చేసుకోవాలి. వాస్తవ పరిస్థితులను గమనించాలి అని సీఎం వైఎస్ జగన్ కోరారు.

గోదావరి నదిలోని 2480 టీఎంసీలు తెలంగాణను దాటుకొని మన ఆంధ్రలోకి రావాలి. మన అధీనంలోని శబరినది ద్వారా ఐదారు వందల టీఎంసీలు మాత్రమే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టిసీమ ద్వారా, పోలవరం కుడి కాలువ ద్వారా రాయలసీమకు నీళ్లు అందిద్దామంటే.. గోదావరి జిల్లాల్లో ఆందోళనలు చేసే పరిస్థితి ఉందని చంద్రబాబే చెబుతున్నారు. మరోవైఊపు మహారాష్ట్ర, కర్ణాటక మాదిరి తెలంగాణ కూడా ప్రాజెక్టులకు కట్టుకుంటుపోయి.. 2,500 టీఎంసీల గోదావరి నీళ్లను మళ్లించుకొనిపోతే.. మన భూభాగంలోకి వచ్చే నీళ్లు ఎక్కడ ఉన్నాయి? ఒక్క శబరి నది నుంచి తప్ప? అని ఆయన ప్రశ్నించారు.

తెలంగాణ వాళ్లు ఇంకా డ్యాములు కట్టే పరిస్థితి లేదని అంటున్నారు. కానీ, కాళేశ్వరం పేరిట 17టీఎంసీలకు ఒక బ్యారేజీ చొప్పున బ్యారేజీ కట్టుకుంటూపోయారు. ఇకముందు కూడా తెలంగాణలో ఇలా చిన్న చిన్న బ్యారేజ్‌లతో నీళ్లు నింపుకుంటూ పోలేరా? చంద్రబాబు ఇక్కడ సీఎం ఉండగానే.. కాళేశ్వరం ద్వారా 450 టీఎంసీలు అక్కడివారు తరలించుకొని పోయారు? అదే కాళేశ్వరంలో ఇంకా లిఫ్టులు పెట్టుకొనిపోతే 150 టీఎంసీలు తీసుకుపోయే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో వాళ్లు డ్యాములు కట్టలేరు, నీళ్లు తరలించుకుపోలేరు అని గుండెల మీద చేయి వేసుకొని నిబ్బరంగా ఎలా ఉండగలం? ఇప్పటి నుంచి పది సంవత్సరాల తర్వాత భవిష్యత్తును ఆలోచిస్తే.. ఎలా ఉంటుందో ఊహించడానికి భయం అవుతోంది? కారణం ఒకవైపు నీటి వినియోగం పెరిగిపోతోంది. మరోవైపు నీటి మీద ఆధారపడే పరిస్థితి పెరుగుతోంది. నీటి లభ్యత తగ్గిపోతోంది. నీటి యుద్ధాలు జరిగే పరిస్థితి నెలకొంది.

కృష్ణనదిలో సగటు నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోయిన విషయాన్ని చూశాం. ఇటువంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వంతో సఖ్యతతో ఉండటం ఎంత అవసరమో మనం అంతా ఆలోచించుకోవాలి. తెలుగువాళ్లు అంతా ఒక్కటిగా ఉండాలి.. కలిసి పనిచేసుకోవాలి.. ఒకరికి తోడు ఒకరు ఉండాలన్న వాతావరణం అవసరమని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో ఉండాలన్నారు.

శ్రీశైలం, నాగార్జున సాగర్‌పై మన రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలు ఆధారపడి ఉండగా.. తెలంగాణలోని నాలుగు జిల్లాలు ఈ ప్రాజెక్టులపై ఆధారపడ్డాయి. ఈ రెండు ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. ఈ సమయంలో టీడీపీ సభ్యులు అల్లరి చేస్తూ.. సీఎం వైఎస్ జగన్ ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ఈర్ష్య తప్ప.. రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు.

# జషిత్ కిడ్నాప్ కథ సుఖాంతం

పోలీసుల సాయంతో చిన్నారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ నయీం అస్మి బాలుడిని తల్లికి అప్పగించారు.

కిడ్నాపర్లకు డబ్బులివ్వలేదు - జసిత్ తండ్రి

జసిత్ తండ్రి వెంకటరమణ కిడ్నాపర్ల రహస్య డిమాండ్లకు తలొగ్గడం వల్లనే పిల్లాడ్ని విడిచిపెట్టారని, ఆయన బెట్టింగ్ కార్యకలాపాల్లో మునిగి తేలేవారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలను వెంకటరమణ తోసిపుచ్చారు.

నేనొక సాధారణ క్రికెట్ ప్లేయర్‌ని మాత్రమే. నాకు బెట్టింగ్‌లతో ఎటువంటి సంబంధం లేదు. కిడ్నాపర్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. జసిత్‌ను ఎవరు కిడ్నాప్ చేశారో.. ఎందుకు కిడ్నాప్ చేశారో తెలియదు. పోలీసుల విచారణలోనే అన్ని విషయాలు వెల్లడవుతాయి. ఆస్తిని బదలాయిస్తేనే కిడ్నాపర్లు నా కుమారుడిని విడుదల చేశారనడం నిజం కాదు. జసిత్ క్షేమంగా ఇల్లు చేరేందుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి ధన్యవాదాలు. ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. పోలీసులకు కృతజ్ఞతలు అన్నారు.

రెండు బైకులు మీద వచ్చి వదిలేశారు!

జసిత్‌ను కిడ్నాపర్లు వదిలి వెళ్ళిన ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి పరిశీలించారు. ఇటుక బట్టి వద్ద ఉదయం అనుమానంగా తిరుగుతున్న కొంతమంది యువకులను అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

అర్థరాత్రి 12:38 గంటల ప్రాంతంలో రెండు బైకులు మీద వచ్చిన నలుగురు వ్యక్తులు జసిత్‌ను వదలివెళ్లినట్టు కుతుకులూరు వద్ద సీసీ కెమెరాల్లో రికార్డైంది. మళ్లీ వారు 1.19 గంటల ప్రాంతంలో తిరిగివెళ్లినట్టు సీసీ కెమెరాల్లో కనిపించింది. ఈ విషయాన్ని ప్రత్యక్ష సాక్షి ఒకరు ధ్రువీకరించారు. జసిత్‌ను అర్ధరాత్రి దాటిన తర్వాతే వదిలి వెళ్లారని తెలిపాడు.

# ఏపీకి పన్ను రాయితీ సాధ్యం కాదు

ప్రోత్సాహకాలు కల్పిస్తుందా అని ప్రశ్నించారు. దీనికి నితిన్ గడ్కరీ సమాధానమిస్తూ.. విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటే వాటిని దేశవ్యాప్తంగా అమలు చేయాలి. అంతేగానీ ఒక రాష్ట్రానికి ప్రత్యేకంగా రాయితీలు ఇవ్వడం సాధ్యం కాదు అని అన్నారు. విశాఖలో నెలకొల్పిన మెడిటెక్ జోన్ బాగా పనిచేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలతో వస్తే ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని గడ్కరీ తెలిపారు.

# విజయభాను

సంపాదకీయం

## మధ్యవర్తిత్వం కోరం

కశ్మీర్ సమస్య పరిష్కారానికి అమెరికా మధ్యవర్తి లేదా తీర్పరి పాత్ర వహించాలంటూ ప్రధాని మోదీ తనను కోరారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించడం ఆ దేశ కుటిల స్వభావాన్ని వెల్లడిస్తున్నది. పాకిస్థాన్‌తో అన్ని సమస్యలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలనేదే మొదటి నుం చి భారత్ వైఖరి. ఏనాడూ ఈ వైఖరిలో ఏమాత్రం సడలింపు లేదు. వర్ధమాన దేశాల మధ్య తగువులు పెట్టి మధ్యవర్తిత్వం పేర పెత్తనం చెలాయించడం పాశ్చాత్య దేశాలకు అలవాటే. ఆఫ్ఘనిస్థాన్ ను ఆగమాగం చేసిన అమెరికా ఇక భారత ఉపఖండంలో తలదూర్చాలని చూస్తున్నది. ఇందుకు కశ్మీర్ సమస్య అనువైనదిగా భావిస్తున్నది. ట్రంప్ వ్యాఖ్యపై పార్లమెంటు ఉభయసభల్లో ఆగ్రహం వ్యక్తం కావడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఇంతకూ ట్రంప్‌ను మధ్యవర్తిత్వం నెరపమని ప్రధాని మోదీ కోరనేలేదని విదేశాంగ మంత్రి జైశంకర్ ఉభయసభల్లో తెలిపారు. భారత్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తంకావడంతో అమెరికా కొంత సర్దుకొని మాట మార్చే ప్రయత్నం చేస్తున్నది. ప్రపంచవ్యాప్తం గా ఆంగ్లో అమెరికన్ పెత్తందారులు సమస్యలను సృష్టించారే తప్ప పరిష్కరించిన దాఖలాలు లేవు. లిబియా, సిరియా, ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్ తదితర ఇటీవలి సమస్యలన్నీ ఈ ప్రపంచ పోలీసు పాత్ర పోషిస్తున్న దేశాలు మన కండ్లముందే రగిలించినవి. ఈ సామ్రాజ్యవాదుల మూలంగా తలెత్తిన పాలస్తీనా సమస్య ఇంకా రగులుతూనే ఉన్నది. లాటిన్ అమెరికా దేశాలు అస్థిరత్వం పాలై వలస లు పెరిగిపోతున్నాయి. అమెరికాకు అంత కోరికగా ఉంటే తాము సృష్టించిన సమస్యలను మొదట పరిష్కరించుకోవచ్చు. అమెరికాలోనే జాతివివక్షతో పాటు అనేక సామాజిక, ఆర్థిక సమస్యలున్నా యి. ట్రంప్ వాటిలో ఏ ఒక్కటి పరిష్కరించినా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుం ది. ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు తన సమస్యలను పరిష్కరించుకోగల సమర్థత ఉన్నది. ఇందు కు ఏడు దశాబ్దాల స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నియినా చెప్పుకోవచ్చు. వర్ధమాన దేశాల మధ్య గొడవలన్నీ సామ్రాజ్యవాదులు సృష్టించి పెట్టినవే. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కూడా ఇందుకు మినహాయిం పు కాదు. పాకిస్థాన్ ఏర్పడిన నాటినుంచి ఏనా డూ సుస్థిరంగా లేదు. తరచు సామ్రాజ్యవాదుల కుట్రల మూలంగా సైనిక ప్రభుత్వాలు నెలకొంటున్నాయి. పాకిస్థాన్‌లోని కీలుబొమ్మ ప్రభుత్వా లు భారత వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నాయి. భార త్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలకు మూలాలు కూడా ఈ సామ్రాజ్యవాద కుట్రలలోనే ఉన్నా యి. ఒకవైపు విభేదాలు సృష్టిస్తూనే, మరోవైపు మధ్యవర్తిత్వం పేర తమ ఆధిపత్యాన్ని చాటుకోవడం ఈ పెత్తందారీ దేశాలకు అలవాటే. ఈ క్రమంలోనే ట్రంప్ నోట మధ్యవర్తిత్వం లేదా తీర్పరి పాత్ర పోషించడానికి సిద్ధమనే మాట వినిపించింది. భారత్ తీవ్ర ప్రతికూల పరిస్థితు ల్లో కూడా పాకిస్థాన్‌తో సౌహార్ద్ర సంబంధాల కోసం ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలో ఏర్పడిన వే సిమ్లా ఒప్పందం, లాహోర్ డిక్లరేషన్. ట్రంప్ విభేదాలను మాత్రమే చూస్తున్నారు, కానీ సామరస్య ధోరణులను గుర్తించడం లేదు. ప్రపంచంలోనే ఎక్కడైనా పొరుగు దేశాల మధ్య విభేదాలు ఉండటం సాధారణం. వీటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప పిట్టపోరు పిల్లి తీర్చినట్టు పెత్తందారీ దేశాలను ఆశ్రయించకూడదు. ట్రంప్ వ్యాఖ్యల పట్ల కశ్మీర్‌లోని ఇద్దరు రాజకీయ ప్రముఖులు ఇందుకు భిన్నంగా మాట్లాడటం గమనార్హం. ప్రధాని మోదీ ట్రంప్‌తో కశ్మీర్ విషయం మాట్లాడటం హర్షణీయమని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రముఖుడు ఫరూక్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను సృష్టిస్తున్న సమస్యను పరిష్కరించడానికి ప్రతి అంశాన్ని ఉపయోగించుకోవాలని అనుకుంటున్నందుకు మోదీకి అభినందనలు తెలిపారాయన. మెహబూబా ముఫ్తీ ప్రకటన కూడా ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని వ్యతిరేకించేదిగా లేదు. దీర్ఘకాలిక ఘర్షణలను పరిష్కరించే గొప్ప చరిత్ర అమెరికాకు లేనప్పటికీ, రెండు దేశాలు (భారత్, పాకిస్థాన్) ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటాయనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. కశ్మీర్ అంశానికి రెండు కోణాలున్నాయి. ఒకటి పాకిస్థాన్‌తో ఉన్న వివాదం. రెండవది కశ్మీర్‌లో సాగుతున్న ఆందోళన. కశ్మీర్ వివాదంలో అమెరికా మధ్యవర్తిత్వానికి అభ్యంతరం చెప్పడం సులభమే. ఇదేవిధంగా పాకిస్థాన్‌ను కట్టడి చేయడం భారత్ అసాధ్యమేమీ కాదు. కానీ ఇవన్నీ మన ఇంటిని చక్కదిద్దుకున్నప్పు డే సాధ్యమైతయి. కశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు నెలకొనే విధంగా అక్కడి ప్రజలు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమయ్యే విధంగా చేయడం ద్వారానే ఇతర దేశాలు మన ఆంతరంగిక విషయాల్లో తలదూర్చకుండా సమర్థవంతంగా అడ్డుకోగలం. కశ్మీర్ సం క్షుభితంగా ఉన్నంతకాలం ఈ బలహీనతను ఆసరాగా చేసుకొని మనలను ఇబ్బంది పెట్టడానికి ఇతర దేశాలు ప్రయత్నిస్తాయి. కశ్మీర్ సంక్షోభాన్ని పరిష్కరించడం అంత సులభం కాకపోవచ్చు,

## ప్రపంచ కప్ గెలిచినంత ఆనందంగా ఉంది

### అమెరికా పర్యటనపై ఇమ్రాన్ ఖాన్



ఇస్లామాబాద్: పాకిస్థాన్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఇమ్రాన్ ఖాన్ అమెరికా పర్యటనకు వెళ్లారు. ఎన్నో అంచనాలతో అక్కడికి వెళ్లిన ఆయనకు అడుగడుగునా అవమానాలే ఎదురయ్యాయి. అగ్రరాజ్యంలో అడుగిడగానే ఆయనను ఆహ్వానించడానికి ఎవరూ రాలేదు. కొందరు పాకిస్థానీ అమెరికన్లు, పాక్ విదేశాంగ మంత్రి ఖురేషీలే ఆయనకు స్వాగతం పలికారు. అయితే అమెరికా పర్యటన తనకెంతో ఆనందాన్ని కలిగించిందని ఇమ్రాన్ ఖాన్ చెప్పుకొచ్చారు. అగ్రరాజ్యం పర్యటన ముగించుకుని ఈ రోజు ఇమ్రాన్ స్వదేశానికి చేరుకున్నారు. ఖతార్‌లోని దోహా విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆయన అనుచరులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని ఇమ్రాన్‌కు స్వాగతం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రయాణం, పర్యటన సాఫీగా సాగిందన్నారు. ప్రపంచ కప్ గెలుచుకొచ్చిన భావన కలుగుతోందన్నారు. ఇంతకుముందు పాకిస్థాన్‌ను లూటీ చేసిన వారి భరతం పడతానని, అన్ని వ్యవస్థల్లోనూ పారదర్శకత తీసుకొస్తానని ప్రకటించారు. తమ దేశంలో ఇప్పటివరకు దొంగలు పడి దోచుకున్నారని, వాళ్లంతా ఇప్పుడు తగిన శిక్ష అనుభవిస్తున్నారని ప్రతిపక్షాలకు చురకలంటించారు.

## 2022లో అంతరిక్షంలోకి పాక్ వ్యోమగామి

### ట్విటర్ వేదికగా వెల్లడించిన ఆ దేశ మంత్రి

ఇస్లామాబాద్: 2022లో తమ దేశానికి చెందిన మొదటి వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపనున్నట్లు గురువారం పాకిస్థాన్ ప్రకటించింది. మిత్రదేశం చైనా సహకారంతో తన కలను సాకారం చేసుకోనుంది. సోమవారం భారత దేశం జాబిల్లి మీదకు చంద్రయాన్-2ను విజయవంతంగా పయనమైన నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. అంతరిక్షంలోకి పంపే వ్యోమగామి ఎంపిక ప్రక్రియ ఫిబ్రవరి 2020 నుంచి ప్రారంభమవుతుందని పాకిస్థాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి ఫవాద్ చౌధరీ వెల్లడించారు. జాబిల్లి మీదకు పంపే మొదటి వ్యోమగామి ఎంపిక ప్రక్రియ 2020 ఫిబ్రవరి నుంచి ప్రారంభవుతుందని సగర్వంగా వెల్లడిస్తున్నాం. దీనికోసం 50 మందితో తొలి జాబితాను సిద్ధం చేస్తాం. తరవాత దాన్ని 25కు కుదిస్తాం. 2022లో మొదటి వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపుతాం. ఇది మా దేశ అంతరిక్ష కార్యక్రమానికి సంబంధించి అతి పెద్ద విషయం అని చౌధరీ ట్వీట్ చేశారు. వ్యోమగామి ఎంపిక ప్రక్రియలో పాకిస్థాన్ వైమానిక దళం కీలక పాత్ర పోషించనుందని ఆయన తెలిపారు.

## ఈ బిల్లు మతపరమైంది కాదు : రవిశంకర్‌ప్రసాద్



దిల్లీ: ట్రిపుల్ తలాక్ బిల్లు మతపరమైంది కాదని, మహిళా సమానత్వానికి సంబంధించిందని కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ గురువారం లోక్‌సభలో స్పష్టం చేశారు. ఈ బిల్లులోని కొన్ని నిబంధనలను ఎన్డీఏ మిత్ర పక్షం జేడీయూ సహా విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. వెంటనే మూడుసార్లు తలాక్ చెప్పి, భార్యకు విడాకులు ఇచ్చే భర్తకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించడాన్ని ప్రతిపక్ష పార్టీలు తప్పుపడుతున్నాయి. ఆ నిబంధనను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని వాదిస్తున్నాయి.

జనవరి 2017 నుంచి ఇప్పటి వరకు ట్రిపుల్ తలాక్ సంబంధించి 574 కేసులు నమోదయ్యాయి. సుప్రీం ఇచ్చిన తీర్పు తరవాతే 345 కేసులు నమోదయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 21 ముస్లిం దేశాలు ఈ చట్టాన్ని అమలు చేస్తున్నాయి. భారత్‌లో మాత్రం ఎందుకు వద్దు. బాధితులు సుప్రీంను ఆశ్రయించగా, దానిపై చట్టం తీసుకురావాలని ఆదేశించింది. అప్పుడు ప్రభుత్వం ఏం చేయాలి? ఈ బిల్లు లింగ న్యాయానికి సంబంధించింది. దీనికి మతం, కులంతో సంబంధం లేదు. ఈ దేశ ఆడబిడ్డల న్యాయం, గౌరవానికి సంబంధించింది. మహిళల హక్కులు, సాధికారత కోసం దీన్ని తీసుకువస్తున్నాం. దీన్ని రాజకీయ కోణంలో చూడకండి అని రవి శంకర్ ప్రసాద్ విపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ బిల్లుపై కేంద్రం వాదనలతో విపక్షాలు సంతృప్తి చెందలేదు. బిల్లులోని నిబంధనను పోలీసులు, ప్రభుత్వం దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. వాటిని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని లోక్‌సభలో కాంగ్రెస్ చీఫ్ విప్ కే సురేశ్ మీడియాకు వెల్లడించారు. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించినప్పటికీ, రాజ్యసభలో మాత్రం వ్యతిరేకత ఎదురుకానుంది.

## అధిక వడ్డీ పేరుతో ఘరానా మోసం!

హైదరాబాద్: అధిక వడ్డీల పేరిట ఘరానా మోసానికి పాల్పడిన ఘటన హైదరాబాద్ పాతబస్తీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనుకునే వాళ్లే లక్ష్యంగా నిందితులు ఈ మోసానికి పాల్పడ్డారు. డబీర్‌పురకు చెందిన బుశ్రా, సిరాజ్ ఉర్ రెహ్మాన్ యూఐఆర్‌సీ పేరిట సొసైటీ స్థాపించారు. పెట్టుబడులకు రెట్టింపు డబ్బు ఇస్తామంటూ ప్రజల్ని నమ్మబలికారు. సుమారు 100 మంది వద్ద రూ.9 కోట్లు వరకు వసూలు చేసి ఆ డబ్బుతో ఉడాయించారు. బాధితుల ఫిర్యాదుతో ఈ వ్యవహారం బయటపడింది.

ఒక్కొక్కరి నుంచి లక్ష నుంచి రూ.90లక్షల దాకా వసూలు చేసినట్టు సమాచారం. ఇచ్చిన మొత్తానికి రెండింతలు ఇస్తామంటూ నమ్మబలికి మలక్‌పేట, సైదాబాద్, డబీర్‌పుర, సంతోష్‌నగర్, చార్మినార్, పాతబస్తీకి చెందిన ప్రజల నుంచి భారీగా నగదు సేకరించారు. ఎంతకాలమైనా డబ్బులు ఇవ్వకపోవడంతో అడగడానికి వెళ్లిన తమపై అనుచరులతో కలిసి దాడి చేసినట్టు బాధితులు వాపోతున్నారు.

## సమయం

### విజయ రహస్యం

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే సొంతం

కవిత రచన :
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆషాఢ; తిథి : నవమి ప.3.24; భరణి ప.3.41; తె.వ.4.03ల 5.42. | శుక్రవారం 26-07-2019

a **మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అంద జేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. c **మిథునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయో జనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. f **కన్య** : నిరు ద్యోగులు ఇంట ర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. g **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్క సారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోప కరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టు బడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శి స్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## కొమురెల్లి మల్లన్నకు..కోటి దండాలు!



నడుముకు గజ్జెలు, తలపై బోనం, చేతిలో వీరగల్లు... పరమ శివుడే అణువణువూ నిండిపోయిన పారవశ్యంతో వూగిపోయే శివసత్తుల సందడి...ముగ్గుపట్నం వేసి, ముడుపులు చెల్లించి కోర్కెలు తీర్చమంటూ చేతులు జోడించే శివభక్తుల కోలాహలం...మార్గశిరం మొదలు ఫాల్గుణ మాసం దాకా... మూడు నెలల మహాజాతరకు వరంగల్ జిల్లాలోని కొమురవెల్లి ముస్తాబైంది.వరంగల్ జిల్లా చేర్యాల మండలంలో వెలసిన కొమురవెల్లి మల్లికార్జునుడు కొమురెల్లి మల్లన్నగా సుప్రసిద్ధుడు. ఒక్క తెలంగాణకే కాదు ఇటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర అటు కర్ణాటక, ఒడిషా రాష్ట్రాల ప్రజలకూ కొంగుబంగారమై అలరారు తున్నాడు. మార్గశిర మాసపు మొదటి ఆదివారం నుంచి దక్షిణభారత దేశంలోనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన కొమురవెల్లి జాతర ఆరంభమౌతుంది. ఆ మాసపు చివరి ఆదివారం (జనవరి 3) మల్లికార్జునుడి కళ్యాణం మహా వైభవంగా జరుపుతారు. వేలకొద్దీ భక్తులు ఆ రోజు స్వామివారిని దర్శించుకుంటారు. గతేడాది తెలంగాణ ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున స్వామి వార్లకు పట్టుబట్టలు సమర్పించడంతో వేడుక మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

### అది కుమారవెలి

కొమురవెల్లి గ్రామాన్ని ఒకప్పుడు కుమారవెల్లిగా పిలిచేవారట. ఆ పేరు రాను రానూ కొమురవెల్లిగా మారిందని స్థానికులు చెబుతారు. ఈ ఆలయం దాదాపు 600 సంవత్సరాలకు పూర్వం నుంచే ఉంది. పాతికేళ్ల క్రితం ఆలయ సమీపంలో మొఘల్ చక్రవర్తి హుమయూన్ కాలంలోని నాణేలు దొరికాయి. దీన్ని బట్టి హుమయూన్ కాలం కంటే ముందు నుంచే ఈ ఆలయం ప్రసిద్ధమన్న విషయం తెలుస్తోంది. ఈ ఆలయాన్ని ఏ రాజులూ నిర్మించలేదనీ, అక్కడ ధ్వజ స్తంభం, రాజ శాసనాలూ లేక పోవడమే స్వామి ఇక్కడ స్వయంగా వెలిశాడనటానికి నిదర్శనాలనీ పూజారులు చెబుతారు. ఖండోబా ఆలయ పూజారికి స్వామి కలలో కనిపించి కొమురవెల్లిలోని పర్వత గుహలో వెలిశానని చెప్పడంతో, ఆ పూజారి ఇక్కడికి వచ్చాడనీ, అక్కడ నిజంగానే శివలింగం ఉండటంతో పూజలు చేయడం మొదలు పెట్టాడనీ కథనం. కొన్నాళ్లకు ఆ శివలింగంపై పుట్ట పెరిగిందనీ, ఆ పుట్ట మట్టితోనే ఖండోబా స్వామి రూపంలోని విగ్రహాన్ని తయారు చేశారనీ ఆలయ అర్చకులు చెబుతారు. త్రిపురాసుర సంహారానికి ప్రతీకగా స్వామివారి పాదాల దగ్గర ముగ్గురు రాక్షసుల తలలుంటాయి. శివుడికి గంగా, పార్వతుల్లా ఇక్కడి స్వామికి బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మ అనే ఇద్దరు భార్యలున్నారు.

మార్గశిర మాసపు చివరి ఆదివారం జరిగే కల్యాణం ఓ ప్రత్యేక ఘట్టం. భక్తసందోహం నడుమ అచ్చంగా మనుషుల పెళ్లి జరిగినట్టే శివకల్యాణమూ జరుగుతుంది. ఇక్కడ స్వామి వారి కల్యాణం చేసే అర్చకులు రెండు వంశాలకు చెందిన వారున్నారు. మహదేవుని వంశంవారు అమ్మవార్ల తరపున కన్యాదానం చేయగా, పడిగన్న వంశంవారు స్వామి తరపు వారిగా ఉండి కల్యాణ క్రతువును సందడిగా నిర్వహిస్తారు.



**ప్రత్యేకతలు...**

ఇక్కడి ఒళ్లు బండమీద చేతులు ఆన్చి మొక్కుకుంటే మంచి జరుగుతుందని భక్తులు నమ్ముతారు. చుక్కలాది పర్వతం సూర్మాను గుండుగా పిలిచే రెండు పెద్ద రాళ్లను ఎక్కడం శు భప్రదంగా భావిస్తారు. ఆలయానికి సమీపంలో ఆంజనేయ, వీరభద్ర, రేణుక ఎల్లమ్మ, కొండపోచమ్మ దేవాలయాలున్నాయి. దేవాలయ ప్రాంగణంలో ఉండే గంగరేణి చెట్టునూ భక్తితో పూజిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## పెద్దాపురం నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్‌ను కలిసిన ఎస్.మల్లిబాబు

పెద్దాపురం : పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ ను పెద్దాపురం నూతన ఆర్డీవోగా భాద్యతలు స్వీకరించిన ఎస్.మల్లిబాబు మర్యాదపూర్వకంగా జడ్జి ఛాంబర్లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న కుమార్ మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు బాధితులకు సంబంధించిన నష్టపరిహారంపై మిగిలివున్న కేసుల గురించి ఆర్డీవో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని జడ్జి ఆర్డీవో కొరడమైనది.ఈ సమావేశంలో ఎజిపి సత్యనారాయణ ఉన్నారు.

## ప్రభుత్వ స్థలాలను గుర్తిస్తున్న అనంతగిరి మండల తహశీల్ధార్ వరప్రసాద్



అనంతగిరి : మండలంలో గల పినకోట,పెదకోట, పంచాయతీలలో గల వివిధ గ్రామాలలో గురువారం ప్రభుత్వం ఇచ్చే ఇండ్లు గురించి ప్రభుత్వ భూమిని గుర్తిస్తున్నామని అనంతగిరి మండల తహసీల్దార్ వర ప్రసాద్ తెలిపారు.అర్హులైన వారు ఇల్లు నిమిత్తం స్థానిక విఆర్ఓ కు తెలియపరచాలని వారు తెలిపారు. స్థానికంగా భూసమస్యలు ఉంటే నావద్దకు వచ్చినట్లయిన పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, మండల రెవిన్యూ ఇనస్పెక్టర్ సహదేవ్, స్థానిక విఆర్ఓలు ప్రజలు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో విద్యార్థులతో
## హరిత సైన్యం ఏర్పాటు
### చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి -రామ్ నరేష్ బర్లంగి



**లక్ష్మిపురం హైస్కూల్ విద్యార్థులకు బెల్టులు పంపిణీ చేస్తున్న చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బర్లంగి**

చోడవరం : పాఠశాలల్లో విద్యార్థులతో హరిత సైన్యం ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన మొక్కలను ఇచ్చేందుకు తన వంతు సహాకారం అందిస్తానని చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బర్లంగి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి.శేషగిరిరావు సొంత నిధులతో అందించి బెల్టులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్క్ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు మల్లిఖార్జున రావు, సన్నిబాబు, శాస్త్రి,ఎం.లక్ష్మి, మాజీ సర్పంచ్ శిరిశోళ్ళ ఆదిగణపతినాయుడు,విద్యాకమిటీ ఛైర్మన్ కర్రి సత్యారావు, భూతనాథు రామారావు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**
MEDIKONDA RAM MOHAN RAO
S/O MEDIKONDA CHINA RAMA DAS
Resident of
D.no. 3-57, f.no. 203,
Platinum Paradise appts.
Yendada, Visakhapatnam
do hereby declared that changed my old name
MEDIKONDA RAM MOHAN RAO
to new name MEDIKONDA RAMA MOHANA RAO
I request all to consider my name
MEDIKONDA RAMA MOHANA RAO
S/O MEDIKONDA CHINA RAMA DAS

**CHANGE OF NAME**
RIYA JAIN CHORARIA
D/O SANJEEV JAIN
Resident of
D.no. 50-52-15/8/9
New orchid near Sai baba temple
Seethammadhara,
Visakhapatnam
do hereby declared that changed my old name
RIYA JAIN CHORARIA
to new name RIYA JAIN
I request all to consider my name
RIYA JAIN
D/O SANJEEV JAIN

**IN THE HONOURABLE COURT OF THE JUDGE FAMILY COURT CUM V ADJ AT VISAKHAPATNAM**
**FCOP 418/2019**
Between :
Erla Sirisha ...Petitioner
And:
Erla Chalapathi Rao ...Respondent
**NOTICE**
To,
Erla Chalapathi Rao, S/o.E.Demudu, Hindu, 28 yrs, D.No.7-7, Sriram Nagar Village, T.Devada (Post) Visakha Steel Project Office, R/o. Appikonda, Pedagantyada (m), Visakhapatnam 530031.
Please take notice that the above named petitioner has instituted the above case against you and the same stands posted to **16-08-2019** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.
U.Hema Latha
Advocate
Visakhapatnam.
Cell No: 9912668461.

## సబ్బవరంలో 55 పోలింగ్‌బూత్‌ల తుది జాబితా ప్రదర్శన



సబ్బవరం : మండలంలోని 24 పంచాయితీలకు పరిషత్ ఎన్నికలు సంబంధించి 55 పోలింగ్ బూత్‌ల తుది జాబితా సిద్ధం చేసి గురువారం మండల పరిషత్ కార్యాలయం నోటీస్‌బోర్డులో ఎంపిడిఓ రమేష్‌నాయుడు ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 54 పోలింగ్ బూత్‌లు ఉండేవి. నేతల విజ్ఞప్తి మేరకు ఎలుప్పి శివారు మర్రి పాలెంలో కొత్తగా ఒక పోలింగ్ బూత్‌ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెదగొల్లలపాలెంలో ఉన్న రెండు పోలింగ్ బూత్‌ల అప్పయ్య పాలెం, తమ్మయ్యపాలెం గ్రామాలకు అందుబాటులో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఏ పంచాయితీకి సంబంధించిన పోలింగ్ బూత్‌ల జాబితాను నోటీస్‌బోర్డులో పెట్టాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించారు.ఈ కార్య క్రమంలో ఈఓఆర్‌డి ప్రేమ సాగర్, షేక్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గ్రామదేవత పండుగలు



**చోడవరంలో నౌడువీధి నుంచి ఊరేగింపుగా వెళుతున్న భక్తులు**

చోడవరం : మండలంలోని పలు గ్రామాలలో అమ్మవారి పండుగలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. చోడవరం పట్టణంలోని నౌడువీధిలో మరిడిమాంబ అమ్మవారి పండుగను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహిం చారు. పండుగ సందర్భంగా నౌడువీధి నుండి స్థానిక మహిళలు, భక్తులు, మేళతాళాలు, డప్పులతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయంకు వెళ్ళి పసుపు,కుంకుమలు, చీర,సారె సమర్పించి విశేష పూజలు, నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో యడ్ల వెంకట రమణ, మురళి, కొల్లి అప్పారావు, శ్రీను, ఇమంది మహాలక్ష్మి, జగన్నాథం, కోడి తాత య్యలు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జుత్తాడ గ్రామంలో దుర్గాదేవి అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించారు. అలాగే నర్సాపురం గ్రామంలో గ్రామదేవత మరిడి మాంబ అమ్మవారి పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయంతో పాటు గ్రామంలోని పలు వీధులను విద్యుత్ దీపాలు అలంకరించారు. మధ్యాహ్నం గ్రామం నుంచి భక్తులంతా ఊరేగింపుగా చేరుకుని పసుపు, కుంకుమ, దూపదీప నైవేధ్యాలుతో విశేష పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆర్‌ఈసిఎస్ ఏర్పాటు ఎస్‌ఆర్‌ఎఎస్ ఘనతే



అనకాపల్లి : కశింకోట సమీపంలో ఆర్‌ఈసిఎస్ (గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ) ఏర్పాటు చేయడంలో మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత ఎస్‌ఆర్‌ఎఎస్ అప్పలనాయుడు పాత్ర విస్మరించలేనిదని మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు అన్నారు. ఆర్‌ఈసిఎస్‌లో గురువారం ఎస్‌ఆర్ ఎఎస్ అప్పలనాయుడు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా అప్పట్లో పనిచేసిన కాసు బ్రహ్మానంద రెడ్డితో మాట్లాడి ఆర్‌ఈసిఎస్ ఏర్పాటు చేసేందుకు అప్పలనాయుడు కృషి చేసారని, ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేసిన సంస్ధ నేడు ఈ ప్రాంతానికి ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డి. రామ్మూర్తి, ఎండీ కృష్ణంరాజు, వైసీపీ నాయకులు వేగి దొరబాబు, సంస్థ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## పుదుచ్చేరిలో మంత్రివర్గసభ్యులు బిజీ బిజీ
### వేతన సంఘ బకాయిలు విడుదల చేయాలి - పలు కేంద్రమంత్రులను కోరిన మంత్రివర్గసభ్యులు



యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి రాష్ట్రానికి సంబంధించిన మంత్రివర్గ సభ్యులు డిల్లీలో బిజీ బిజీగా ఉన్నారు. ముఖ్య మంత్రి వినా రాయణసామి నేతృత్వంలో ఎంపి వి.వైధిలింగం, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సంక్షేమశాఖమంత్రి కుంద సాలు రెండు రోజుల పర్యట నలో భాగంగా ఢిల్లీ వెళ్లిన వీరు పలువురు కేంద్ర మంత్రులతోను, అధికారులతోను సమావేశ మయ్యారు. ముఖ్యంగా పుదుచ్చేరి యానాంకు సంబందించిన విషయాలను మంత్రి మల్లాడి వివరించారు. ముందుగా కేంద్ర కార్మికాశాఖ మంత్రి సంతోష్ కుమార్ ను కలిసి సత్క రించారు. అనంతరం పలు అంశాలపై చర్చిం చారు. ముఖ్యంగా పుదుచ్చేరిలో అదునుతనంగా 50పడకాల ఆసుపత్రి, ఇఎస్‌ఐ ఆసుపత్రి నిర్మణానికి కేంద్ర అంగీకరించి దన్నారు. దీని నిమిత్తం 100కోట్లు బడ్జెట్ కేటాయించిదన్నారు. అదేవిధంగా యానాం, కారైకాల్, మాహె ప్రాంతలలో సబ్ సెంటర్ల ఆధునీకీకరణ చేసేందుకు కేంద్ర అంగీకరించిద న్నారు. అనంతరం. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరికి సంబందించిన పలు అంశాలను వివరించారు. కేంద్ర పుదు చ్చేరికి ఇవ్వవలసిన నిదుల బకాయిలను త్వరితగతిన విడుతల చెయ్యలని కోరారు. ముఖ్యంగా అరవ వేతన సంఘంకు సంబందించి 100కోట్లు ఇవ్వాల్సి ఉంద నీ, ఏడవ వేతనసంఘంకు సంబందించి 1650కోట్లు నిధులు ఇవ్వాల్సిఉందన్నారు. ముఖ్యంగా పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత రావున కేంద్ర తగిన సహకరాం అదించాని కోరారు. కేంద్ర రవాణశాఖమంత్రి నితిన్గట్కారిని కలిసి వారద పరివాహక ప్రాజెక్టులకు సంబందించిన నిధులు విడుదల చెయ్యలని, యానాంను ఆనుకుని ఉన్న జాతీయ రహదారిని అభివృద్ధి పరచాలన్నారు. ఇప్పటి 57కోట్ల మేర ప్రతిపాధనాలను కేంద్రకు పంపడం జరిగిందని వివరించారు. దీనికి కే ద్రమంత్రి సానుకూలంగా స్పందిచి త్వరలో ఈ ప్రాజెక్టులకు సంబందించి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. అదేవిధంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి ప్రహధ్ సింగ్ పటేకు కలిసారు. పుదుచ్చేరి వ్యాప్తంగా పర్యాటక పనుల నిమిత్తం 15కోట్ల ప్రతిపాధలను ఇవ్వటం జరిగింది. వాటిలో యానాంకు సంబందించి 32కోటు ప్రతిపాదనలు ఉన్నయన్నారు. వీటికి యూసి సమర్పించిన అనంతరం మరో రెండు నెలలో 100కోట్లు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నమాని కేంద్ర మంత్రి తెలిపారు.

అయితే ఈ 100కోట్లలో అత్యవసర పనుల నిమిత్తం ప్రతిపాదనలు పంపమని సూచించిన నేపధ్యంలో వాటిని తయారు చేసి పంపటం జరిగింని చెప్పారు. అదే విధంగా పలు అంశాలపై చర్చిం చడం జరి గిందన్నారు. గురువారం పలువురు కేంద్ర మంత్రులను, ఉన్నతాధి కారులను కలవడం జరుగుతుందన్నారు.

## బాలశక్తి, బాల కళ్యాణ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

విజయనగరం: మహిళా శిశు సంక్షేమ శాఖ జాతీయ స్థాయి (2019) ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం అవార్డులకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా స్త్రీ శిశు అభివృద్ధిసంస్థ పథన సంచాలకులు బి.పద్మావతి తెలిపారు. అత్యం ప్రతిభావంతులైన బాలబాలికలకు, లేదా బాలబాలికలపై పనిచేసే సంస్థలకు నామినేషన్లు చేయవచ్చని తెలిపారు. ఈ నలె 31వ తేదీ లోగా దరఖాస్తులను ఙఙఙ,అఝు-ఙఎ.అఊఎ.ఊఅ వెబ్‌సైట్‌లో పంపించాలని సంబంధిత అసాధారణ సామర్థ్యాలు కనబరిచిన అన్నిరంగాల్లో బాలబాలికలు అర్హులని తెలిపారు.

## స్పందన అర్జీలు పరిష్కరించడంలో విఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి : ఎస్.మల్లిబాబు

పద్దాపురం : ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన అర్జిలు పరిష్కరించడంలో విఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబు పెద్దాపురం మండల విఆర్వోలను ఆదేశించారు. పెద్దాపురం మండలానికి చెందిన విఆర్వోలు నూత నంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో మల్లిబాబును తన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో విఆర్వోలను ఉద్దేశించి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో అర్జీల ద్వారా వస్తున్న ప్రజా రెవెన్యూ సమస్యలను మీ పరిధిలో ఉన్నవి తక్షణమే పరిష్కరించాలని ఆర్డీవో తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, దేవాదాయ లకు సంబంధించిన భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఏపీఐఐసి కు సంబంధించిన భూములు రిపోర్టులోకి రావాలని తెలిపారు. తరచూ గ్రామాలను సందర్శిస్తానని, అక్కడ ఉన్న రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆర్డీవో చెప్పారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిప్యూటీ తహశీల్దార్ కృష్ణారావు ఉన్నారు.

## లక్షిపురంలో వెలుగు వి.వో.ఎ.నిర్వాకం
### సభ్యులకు తెలియకుండా పసుపు, కుంకుమ నగదు విత్ డ్రా
### వెలుగు ఏపిఎం విచారణ



**లక్ష్మిపురంలో వి.వో.ఎ.ను విచారిస్తున్న వెలుగు ఏ.పి.ఎం. ఆదినారాయణ**

చోడవరం : మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో శివపార్వతి డ్వాక్రా గ్రూపుకు చెందిన పసుపు కుంకుమ నగదు 80 వేల రూపాయలను స్థానిక వెలుగు వి.వో.ఎ. సభ్యులకు తెలియకుండా విత్ డ్రా చేయడం ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై గ్రూపు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెలుగు ఏ.పి.ఎం. ఆదినారాయణ గురువారం సాయంత్రం సభ్యులతో కలసి విచారణ చేపట్టారు. గ్రూపు సభ్యులకు తెలియకుండా నగదు విత్ డ్రా చేసినట్లు తేలడంతో రెండు నెలల గడువులోగా నగదు చెల్లిస్తానని వి.వో.ఎ.పేర్కోనడంతో సభ్యులు దీనికి నిరాకరించడంతో సమస్య ఎటూ తేలకపోవడంతో బ్యాంకు, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఏ.పి.ఎం.సూచించారు. కాగా వీటితో పాటు సామాలమ్మ, భువనేశ్వరీ గ్రూపు లావాదేవీలలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శిరిసోళ్ల ఆదిగణపతి నాయుడు, గ్రామ పెద్దలు, వెలుగు సూపర్‌వైజర్ శేషు, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాలీజీ హెూల్‌సేల్ బట్టల వర్తకల సంఘం వితరణ

విజయనగరం: స్థానిక బాలీజీ హెూల్‌సేల్ బట్టల వర్తకల సంఘం జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, కమ్యూనిటీ పోలీసింగుకు తమ వంతు సహాయంగా సుమారు రూ॥50వేల విలువైన చీరలను జిల్లా ఎస్పీ బి. రాజకుమారి,కి గరువారం అందించారు. రాష్ట్ర టెక్స్‌టైల్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉప్పు ప్రకాశరావు ఆధ్వర్యంలోని బాలాజీ హెూల్‌సేల్ బట్టల వర్తక సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అంచాలియా, కార్యదర్శి బి. వెంకటరావు, ఉపాధ్యక్షులు పి.వి. రామారావు, ట్రెజరర్ కె. వేలు మరియు డైరెక్టరు కె. శ్రీనివాస్ జిల్లా ఎస్పీని పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా గిరిజనప్రాంతాల్లోని గిరిజన మహిళలకు చీరలను పంచేందుకు ఈ సహాయం జిల్లా ఎస్పీకి అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ౼ ఇప్పటికే ఏజన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనులు, గిరిజన యువకుల భవిష్యత్తు కోసం కమ్యూనిటీ పోలీసింగులో భాగంగా పలు కార్యక్రమాలను జిల్లా పోలీసు శాఖ చేపట్టిందన్నారు. గిరిజన యువకులకు ఉపాధి కల్పించేందుకు అవకాశాలను కల్పించడంతోపాటు, కాంపీటీటివ్ పరీక్షల్లో రాణించేందుకు ఉచిత శిక్షణ కార్య క్రమాలను నిర్వహించడం, గిరిజన రైతులకు విత్తనాలను, వ్యవసాయ పరికరాలను అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వ హించి, గిరిజనులకు ఉచితంగా వైద్యం, మందులను అందిస్తున్నామన్నారు.

## టి.బి హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ
### జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం: టీ.బి. హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఆకశ్మికంగా తనిఖీ గురువారం చేశారు. ఈ సందర్భంగా ముందుగా పల్మనాలజీకి సంబంధించి ఎన్ని పరీక్షలు చేస్తారని లేబ్ టెక్నీషియన్ ను అడిగి తెలుసుకొని ఎక్స్ ట్రా పల్మనాలజీ టి.బి.ని ఎలా చూస్తారని కలెక్టర్ అడుగగా దానిని చూసేందుకు వేరే ఇన్స్రుమెంట్ ఉందని చెప్పారు. కఫము పరీక్ష చేయుగది, ఆర్.ఐ.సి.యు. క్యాజువాలటీ, ఐ.సి.యు. యూనిట్ లను సందర్శించి సూపరింటెండెంట్ సాంబశివరావుని అడిగి తెలుసుకున్నారు. పల్మనాలజీ టెస్టింగ్ సెంటర్ ను సందర్శించి ఏ విధంగా పరీక్షిస్తారని ఆంధ్రా యూనివర్శిటీ మెడికల్ విద్యార్థలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. సి. అండ్ .ఎస్.టి. ల్యాబ్ (ఆర్.ఎన్.టి.సి.పి. ప్రోగ్రాం)ను సందర్శించి ఎక్వీప్ మెంట్ ను ఆయన పరిశీలించారు. సిబిఎన్ఎఎటి ఏ విధంగా పనిచేస్తున్నది జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డా. వసుందర కలెక్టర్ కు వివరించారు. హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్లుగా పనిచేస్తున్న కాంట్రక్ట్ బేసిక్ సిబ్బంది రెగ్యులర్ చేయమని, ఔట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న సిబ్బందిని కాంట్రక్ట్ బేసిక్ లో చేర్చాలని కలెక్టర్ ను కోరారు. హాస్పిటల్ లో ఉన్న వార్డులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్పిటల్ లో సి.సి. కెమేరాలు, హాస్పిటల్ లో పరుపులు, మంచాలు కావాలని సూపరింటెండెంట్ సాంబశివరావు కలెక్టర్ ను కోరారు.

ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ తిరుపతిరావు, ఎపిఎంఎస్ఐడిసి ఇఇ ఉమేష్ కుమార్, డి.ఇ. సంపత్ రావు, డా. వివి విజయ్ కుమార్, డా. నూకరాజు, డా. ప్రవీణ్ కుమార్, డా. గాయిత్రి, డా. అయ్యప్ప, డా. సూర్యకుమారి, ఆర్.ఎం.ఓ. డా. శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం

## వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సత్యవతి



సబ్బవరం : రైతులంతా సంఘటితంగా కలిసి ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉప్పాడ. సత్యవతి పేర్కొన్నారు. మండలంలోని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సబ్బవరం స్థానిక రామకోవెల వద్ద గురువారం వ్యవసాయ కార్మికులు మండల మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మారలేదన్నారు. రైతులు పండించే పంటకు స్వేచ్చగా గిట్టుబాబు ధర వచ్చే వరకు అమ్ముకునే సంఘటితంగా ఉంటేనే భూసమస్యలు, స్థానిక సమస్యలు పరిష్కరించవచ్చునని అన్నారు.

ప్రతీ ఉపాధి కూలీలకు 200 రోజులు పనులు కల్పించాలని, కూలీకి రోజుకు 300 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 27వ తేదీన ఎస్.రాయవరంలో జిల్లా మహాసభలు నిర్వహించబడును, కార్మికు లందరూ వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్.గిరీష్, కె.కోటి, పి,కోటి, గవర రాము నాయుడు, ఎమ్ నర్శమ్మ, వై సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తులు, అధికారులతో పెద్దాపురం ఆర్డినరీ సమావేశాలు



పెద్దాపురం : సామర్లకోట-రాజానగరం మధ్య చేపట్టిన ఎడిబి రోడ్డు విస్తరణకు భూసేకరణ పరిహారంకు సంబంధించిన కొంతమేర బిల్సు బకాయిలు ట్రెజరీలో ఉన్నందున ఇంకా ఏడిచి రోడ్డుకు కావలసిన భూమిని రైతులు ఇవ్వడానికి అభ్యంతరం తెలియజేస్తున్న దృష్ట్యా స్థానిక ఆర్డీవో ఛాంబర్లో ఆర్డీవో ఎస్.మల్లిబాబు ఏడిబి డీఈఈ వై.రవీంద్రతో సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో ఏడిబి రోడ్డుకు ఇంకా భూసేకరణ నిమిత్తం అవసరమైన భూమి ఇవ్వడానికి అభ్యంతరం తెలియజేస్తున్న రైతుల వివరాలను అంద జేయాలని చెప్పారు. ఈ వివరాలను బట్టి రైతుల వద్దకు వెళ్లి స్వయంగా కలిసి అభ్యంతరాన్ని పరిష్కరిం చడానికి కృషి చేద్దామని ఆర్డీవో డీఈఈకి సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిలు భాను,రామ్ కుమార్‌లు వున్నారు.



ఎంవివి బిల్డర్స్ సంస్థ అత్యధిక ఇన్‌కంటాక్స్ చెల్లించే సంస్థగా ప్రత్యేక గుర్తింపు సాధించింది. ఈ మేరకు ఇన్‌కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ సి.ఆర్.పాటి, ప్రిన్సిపాల్ కమిషనర్ ఓంకారేశ్వర్ చేతుల మీదుగా ఎం.వి.వి.బిల్డర్స్ అధినేత ఎం.వి.వి. సత్యనారాయణ పార్లమెంటు సమావేశాల్లో ఉండడంతో ఆయన కుమారుడు శరత్‌ను దుశ్శాలువాతో సత్కరించి, అత్యధిక ట్యాక్స్ పేయర్ అవార్డును అందజేశారు.



భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకురాలు దగ్గుబాటి పురంధరేశ్వరినాయకత్వంలో దక్షిణ నియోజకవర్గంలో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నగర సభ్యత్వ నమోదు ప్రముఖ కాశీ విశ్వనాథ రాజు, నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ పి.వి.నారాయణరావు, నియోజకవర్గ కన్వీనర్ రామ్ కుమార్, సూరాడ రాజు మొదలగు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గోవాడలో హైస్కూల్ విద్యార్థినీలకు సైకిళ్ళు పంపిణీ

## - విద్య, ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

## - ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు జయదేవ్



విద్యార్దినిలకు సైకిళ్ళు పంపిణీ చేస్తున్న వై.సి.పి.నాయకులు జయదేవ్, ఏడువాక సత్యారావు, నర్సింగరావు తదితరులు

చోడవరం : మండలంలోని గోవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్న 95 మంది బాలికలకు గురువారం సైకిళ్ళు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.ఎం.విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోదరుడు జయదేవ్, వై.సి.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధులను ఉద్దేశించి జయదేవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్య, ఉద్యోగ కల్పణకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందని, విద్యార్ధులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడువాక సత్యారావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పల్లా నరిసింగరావు మాట్లాడుతూ డబ్బుతో కొనలేనిది, ఎవరూ దోచుకుపోలేనిది చదువు ఒక్కటేనని, విద్యార్ది దశ నుంచి ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్దులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల జనరల్ శెక్రటరీ సూరిశెట్టి నాగదుర్గ గోవింద, పి.ఏ.సి.ఎస్.అధ్యక్షులు బెహరా సత్యారావు, నాగిరెడ్డి, వై.సి.పీ సీనియర్ నాయ కులు అల్లం రామ అప్పారావు, మొల్లి ప్రసాద్, పీలా వెంకట రమణ(అబ్బాయి), దాడి ఆదిబాబు, శరగడం నాగేష్, ఆడారి కోటి, మజ్జి నాగేష్, భగవాన్ మాష్టారు, పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# కాటన్‌కు ఘన నివాళులు



యానాం : స్వర్గీయ సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఉదయ స్థానిక పెర్రీ రోడ్డులో గల ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా అధికారులు నాయకులు ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ కు, ఉభయ గోదావరి జిల్లాలలో లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించి పంటలు పండించుటకు లక్షలాది ప్రజలకు త్రాగు నీరు అందించి అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా పేరు తెచ్చిన ఆ మహనీయుని సేవలను ,అయినా జీవిత చరిత్రను విద్యార్థినిలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, విద్యాశాఖ అధికారి సాయినాథ్ ,సీఐ భక్తవత్సలం, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సోలన్ ,వి ఆర్ వో కాళ్ళ సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం ఏఎస్ఐ, నాయకులు ఇస్మాయిల్, సుబ్బారావు, నాగేశ్వరరావు, నారద, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ వికాసానికి సమగ్ర ప్రణాళిక : వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రయూనివర్సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం వికాసానికి సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. రానున్న ఏడాది కాలంలో వర్సిటీని కళాశాలల వారీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రిన్సిపాల్స్‌కు సూచించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ తమ పరిధిలోని విభాగాధిపతుల ఆలోచనలను స్వీకరించి, వారి నుంచి విలువైన సూచనలు ఆధారంగా ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. వారం రోజుల్లో కళాశాలల వారీగా ప్రణాళికను సిద్ధం చేయా లన్నారు. ప్రిన్సిపాల్స్ అందించే సమాచారం ఆధారంగా సమ గ్రంగా విశ్వవిద్యాలయంలోని అన్ని కళాశాలలకు భాగ స్వామ్యం చేస్తూ అభివృద్ధికి అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలను తీర్చిదిద్ది అమలు చేయడం జరుగుతుందన్నారు. తరగతుల నిర్వహణ, క్రమశిక్షణ, విభాగాలలో అంతర్గత పరీక్షల నిర్వహణ, అధ్యాపకుల ప్రగతి, ఆంగ్ల భాషలో బోధన చేస్తున్న విధానం, ఉపాది కల్పన తదితర అంశాలను పరిగణలోనికి తీసు కోవాలని సూచించామన్నారు. ఇప్పటికే ఏయూను అభివృద్ధి చేయాల్సిన అవసరం, ప్రాధాన్యతలు ప్రిన్సిపాల్స్‌తో పంచుకోవడం జరిగిందన్నారు. మరో వారం రోజుల్లో ప్రిన్సిపాల్స్‌తో ప్రత్యేకంగా సమావేశం అవడం జరుగుతుందన్నారు.

వారి సూచనలు, ఆలోచనలు పవర్‌పాయింట్ ప్రజెం టేషన్‌తో వివరిస్తారన్నారు. వీటిని ఆధారంగా చేసుకుని భవిష్యత్ కార్యాచరణ సిద్దపరుస్తామని తెలిపారు..

# 108 అంబులెన్సు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



చోడవరం తహసీల్దారు కార్యాలయంలో ఆర్.ఐ.రవికి వినతి పత్రం అందిస్తున్న 108 సిబ్బంది

చోడవరం : 108 ఎమర్జెన్సీ ఉచిత అంబులెన్సులో పని చేస్తున్న ఉద్యోగులు ,ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్, అంబులెన్సు డ్రైవర్(పైలట్)ల సమస్యలు ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబులెన్సు సిబ్బంది తహసీల్దారు కార్యాలయంలోని అధికారులకు గురువారం వినతి పత్రం అందచేశారు. గత 13 ఏళ్ళుగా అత్యవసర సమయాలలో వైద్యసేవలు అందిస్తున్నా, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం, ఈ వ్యవస్థలో నిర్వహణ సంస్థల లాభార్జన ఆపేక్ష కారణంగా వ్యవస్థ నీరుకారడంతో పాటు, ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కోంటున్నారన్నారు. ఏళ్ళ తరబడి తక్కువ వేతనాలతో సేవలు అందిస్తూ ఆర్గికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ళు గడుస్తున 108 పాత నిర్వహణ సంస్థ జి.వి.కె, ఈఎంఆర్ఐ నుంచి రావలసిన బకాయిలు చెల్లించలేదని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, జీతాలు పెంపు విషయం అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉన్నా, దానిలో మేము లేకపోవడం కలచివేస్తుందని తెలిపారు. ప్రభుత్వ స్పందించి మెడికల్ టెక్నీషియన్, పైలట్‌లను క్రమబద్ధీకరించాలని, 108 ఎమర్జెన్సీ అంబులెన్సు వ్యవస్థలో రోజుకు 12 గంటల పనివిధానం బదులుగా 8 గంటలు పనివిధానం అమలు చేసి ఒత్తిడి తగ్గించాలని, ఉద్యోగుల నిర్వహణ ప్రభుత్వమే నేరుగా చేపట్టి, ప్రతి నెల ఉద్యోగులకు వేతనాలు అందేలా చూడాలని, ఉద్యోగులకు మండల కేంద్రాలలో ఇంటి స్థలం కేటాయింపు తదితరవాటిని పరిష్కరించాలని కోరుతూ ఆర్.ఐ.రవికి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం 108 ఎమర్జెన్సీ అంబులెన్సు సిబ్బంది ఏడువాక అప్పలనాయుడు, జి.వి.ఎస్.మూర్తి, ఎల్.వి.రామారావు, బి.ఎస్.నాయుడు, ఆర్ అవతారం తదితరులు పాల్గొన్నారు.

# పాగచెట్లపాలెంలో చోరీ కేసుపై విచారణ



విచారణ చేపడుతున్న నర్సీపట్నం రూరల్ సిఐ అప్పలనాయుడు

గొలుగొండ : గొలుగొండ మండలం సాలికమల్లవరం గ్రామ పంచాయతీ పాగచెట్ల పాలెం గ్రామంలో ఈ నెల 23వ తేదీన జన్ని చిన్నయ్యదొర ఇంటిల్లో చోరీ జరిగి నాలుగు తులాల బంగారం అపహ రణకు గురైన నేపథ్యంలో గొలు గొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా నర్సీపట్నం సిఐ కె.అప్పల నాయుడు గురువారం సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేశారు. చోరీపై గ్రామంలో కొంత మందిని విచారించారు. అనంతరం సిఐ విలేకర్లతో మాట్లాడుతూ చోరీపై కొంత మంది పాత నేరగాళ్లను ఫొటోలు గుర్తించే పనుల్లో ఉన్నా మన్నారు. అలాగే టవర్ నిగ్నల్ కూడా పరిశీలించడం జరుగు తుందన్నారు. గ్రామంలో కొత్త వారు వచ్చినప్పుడు ప్రజలు వారి కదలికలపై నిఘా పెట్టా లన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం సర్వే

నాతవరం : ప్రతీ గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీకి చర్యలు తీసుకోండని నాతవరం తహశీల్దార్ జిటి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం బెన్నవరం, ములగపూడి, వైడిపేట, జిల్లేడుపూడి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములకు గుర్తించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ పేదవారికి ఇళ్ల స్థలాలు పంపిణీ కోసం చర్యలు తీసు కోవడం జరుగుతుందని, దీని కోసం గ్రామాల్లో ప్రభుత్వ భూములు గుర్తించే కార్యక్రమం చేపడుతున్నట్లు తహశీల్దార్ తెలిపారు.



# విద్యార్థుల భాగస్వామ్యంతో పచ్చదనం సాధ్యం: జిల్లా కలెక్టర్

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంను గురువారం ఉదయం జిల్లా కలక్టర్ డాక్టర్ ఎం హరి జవహర్‌లాల్ సందర్శించి మొక్కలునాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని అన్నారు. మొక్కలు నాటడమే గాకుండా వాటిని అనునిత్యం పరిరక్షించాలని, పచ్చనిచెట్లే ప్రగతికి మెట్లు అని, ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, సిఈఓ టిఎల్ఎన్ మూర్తి,ప్రాంగణం పరిపాలనాధికారి ఉమా మహేశ్వరరావులు కలక్టర్‌కు జ్ఞాపికను అందచేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శిక్షణా కళాశాల వైస్ ప్రిన్సిపల్ మెహర్‌బాబు, వేదపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తగరపువలస లో చోరి

భీమునిపట్నం: జీవీఎంసీ భీమిలి జూన్ పరిధి కొత్తపేట మూడో వార్డు అలంక వారి వీధిలో గిడుతూరి అప్పలరాజు ఇంట్లో దొంగలు పడి ఐదు తూలాల బంగారు ఆభరణాలు నగదు దోచుకెళ్లారు బాధిత కుటుంబ సభ్యులు నగరంలో ఉన్న బంధువుల ఇంటికి మంగళవారం సాయంత్రం ఇంటికి తాళం వేసుకుని వెళ్లారు బుధవారం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తాళాల విరగొట్టి లోపల బీరువాలు తెరిచి ఉన్నాయి బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న క్రైమ్ ఎస్ ఐ మధుసూదన రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఈ సందర్భంగా ఎస్ ఐ మదుసూదన రావు మాట్లాడుతూ భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేసు కునే ఇళ్లను ఇంట్లో సభ్యులందరూ ఊర్లోకి వెళ్లే సమయంలో దొంగలు గమనిస్తున్నారని నగదు బంగారు ఆభరణాలు పిల్లల్లో ఉంచకుండా లాకర్లలో భద్రపరచుకోవాలని కోరారు. ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఎల్ హెచ్ ఎం ఎస్ ను వినియోగించు కొవాలని అపరిచితుడు కనిపిస్తే భీమిలి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# పిఎన్‌యం హైస్కూల్ విద్యార్థికి త్రిబుల్ ఐటీ సీట్

భీమునిపట్నం: స్థానిక పండిట్ నెహ్రూ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థికి త్రిబుల్ ఐటీ జాబితాలో సీట్ లభించింది ఈ విద్యార్థికి 2018 19 వ సంవత్సరంలో పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించాడు స్థానిక కొండమీద చెందిన అప్పి కొండ చంద్రశేఖర్ కు హెచ్ ఎం డి ఈశ్వర రావు ఉపాధ్యాయ లు అభినందించి విద్యార్థికి ఐదువేల రూపాయలు బహుమతి గా అందజేశారు.

# వైఎస్‌జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వెంకన్నాయుడు



అమలాపురం: కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డిని కలిసి పట్టణ వైఎస్‌ఆర్‌సిపి నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల కాపు కార్పొరేషన్ కు రెండువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం పై జగన్‌ను కలిసి ఆయన ధన్యవాదములు తెలిపారు.

# లంచగొండులూ ఖబడ్దార్..

- పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి
- మద్యపానంతో మానవసంబంధాలు నాశనం
- మద్యం అమ్మకాల బాధ్యత ప్రభుత్వానిదే
- సీఎం జగన్ మోహన్ రెడ్డి

అమరావతి: రాష్ట్రంలో లంచాలనే మాట వినపడదు. రాష్ట్రంలో పైస్థాయి నుంచి దిగువస్థాయి వరకూ లంచాలనే మాట వినిపించదని.. పారదర్శకమైన విధానాలు అవలంబిస్తామని సీఎం జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపనలో పెట్టుబడిదారులకు ఎలాంటి అడ్డంకులూ ఉండబోవని తేల్చి చెప్పారు. శాసనసభలో పరిశ్రమలు కర్మాగారాల్లో స్థానిక యువతకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించే దిశగానే రాష్ట్రంలోని ప్రతి నిర్ణయమూ ఉందని చెప్పారు. పరిశ్రమలతో కలసి యువతకు నైపుణ్యాలను అందించే ప్రయత్నం చేస్తామన్నారు. విద్యుత్ ధరలు తగ్గించి సరఫరా చేసేది పరిశ్రమలు, రైతులు, ప్రజలకేనని చెప్పారు. విద్యుత్ ధరలు తగ్గితే వారికే లబ్ధి కలుగుతుందన్నారు. పరిశ్రమలు, కర్మాగారాల్లో స్థానిక యువతకు రిజర్వేషన్లు కల్పించే ఈ బిల్లు చరిత్రాత్మకం అవుతుందని సీఎం చెప్పారు.

**మద్యంతో మానవసంబంధాలూ నాశనం**

మద్యంతో మానవ సంబంధాలు నాశనమైపోతున్నాయని ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అక్కచెల్లెమ్మల కన్నీళ్లు తుడుస్తానని మాటిచ్చానని ఇందులో భాగంగానే మద్యం నిషేధం దిశగా అడుగులేస్తూ బెల్టు దుకాణాలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు జగన్ ట్విటర్‌లో పోస్టు చేశారు. మద్యం అమ్మకాల బాధ్యతను ప్రభుత్వానికే అప్పగిస్తూ నూతన చట్టాన్ని తెచ్చామన్నారు. గ్రామాల్లో మద్యం బెల్టులు పూర్తిగా మూతపడతాయని సీఎం జగన్ అన్నారు.

కీలక బిల్లులకు శాసనసభ ఆమోదం

ఏపీ శాసనసభ కీలకమైన బిల్లులకు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పంట హక్కుదారుల బిల్లు, ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక సంస్థలు, దేవాలయాల సవరణ బిల్లు, విద్యుత్ శాసననాల సవరణ బిల్లు, పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం రిజర్వేషన్ల కల్పన, ఆంధ్రప్రదేశ్ మద్యం వ్యాపార క్రమబద్ధీకరణ సవరణ బిల్లులను శాసనసభ ఆమోదించింది. అంతకుముందు ఈ బిల్లులపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడారు. ప్రతిపక్ష సభ్యులు సభలో లేనప్పటికీ ఈ బిల్లులు శాసనసభ ఆమోదాన్ని పొందాయి.

# ఏపీలో విద్యుత్ సంస్థలకు ఊరట

అమరావతి: ఏపీలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల(పీపీఏ)పై విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు హైకోర్టులో ఊరట లభించింది. పీపీఏలపై ఆయా సంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఇంధన శాఖ కార్యదర్శి జారీ చేసిన జీవో నంబర్ 63ను సవాల్ చేస్తూ విద్యుత్ సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థికి ఐఐఐటి సీటు



భీమునిపట్నం: భీమిలీ మండ లం లోని తాటితూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2018-19 సంలో 10పాయింట్లు సాధించిన నమ్మి షతీష్ కు ఐఐఐటి సీటు వచ్చి నందుకు ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు మెహ్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు ఏళ్లుగా ఈ పాఠశాల కు ఈ సీట్లు వస్తున్నట్లు తెలిపారు.

ఈవిధంగా సతీష్ కు శ్రీకాకుళం లో సీటు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని, ఇందుకు పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు కృషి యేననీ తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నాడు. ఉపాధ్యాయులు చాలా బాగా అర్థం అయ్యే విధంగా పాఠాలు బోదిస్తారనీ తెలిపాడు. ఇంజినీరింగ్ చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి పేద విద్యార్థులకు సహాయం చేయనున్నట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఎస్.ఎన్ ప్రసాదరావు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇతర పంటల బీమా కోసం ఆఖరు తేదీ ఆగస్టు 21

భీమునిపట్నం: ప్రదాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం నకు సంబందించి ఖరీఫ్ 2019 గాను పంటల భీమా ప్రీమీ యంను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని జిల్లా సంయుక్త ఎ మల్లిఖార్జున రావు తెలిపారు. సి.యస్.సి. మీ సేవా సెంటర్లలో పేర్లు నమోదు చేసుకొనే సమయం లో రైతు వాటా క్రింద రూపాయి చేలిస్తే సరిపోతుందని ఖరీఫ్ సీజన్‌కు వరి గ్రామ యూనిట్ గా ఇతర పంటలను మండల యూనిట్ గా పంట విస్తీర్ణం బట్టి ఇన్సురెన్స్ యూనిట్ పరిదిలో నిర్వహించే పంట కోత ప్రయోగాల్లో వచ్చు సరాసరి దిగుబడులు ఆదారంగా నష్ట పరిహారాన్ని లెక్కించడం జరుగుతుందని ,జిల్లా లో వరి పంటను భీమా చేసుకొనుటకు ఆఖరు తేదీ ఆగస్టు 21,ఇతర పంటల భీమా కోసం ఈ నెల 31 న ఆఖరు తేది అని తెలిపారు. అలాగే రుణం పొందని రైతులు తమ గ్రామం మండల పరిదిలోని వ్యవసాయ అధికారిని గాని,సిబ్బందిని గాని సంప్రదించి సాగు ధ్రువీకరణ పత్రం , పట్టాదారు పుస్తకం, బ్యాంకు అకౌంటు పాస్ బుక్ జెరాక్స్ ,అదార్ లను తీసుకొని వెళ్లి చూపించాలని తెలిపారు. అలాగే ప్రస్తుత కౌల రైతులు పంటల భీమా పదకంలో నమోదు చేసుకోవటానికి ఇతర పత్రాలతో పాటు రుణ అర్హత కార్డ్ లు చూపించాల్సి వుంటుంది.ఒకవేళ రుణ అర్హత కార్డ్ లేకపోతే సాగు దృవీకరణ పత్రాలు ( సి ఓ సి ) చూపించాల్సి ఉంటుంది.ఈ సర్టిఫికేట్ ను మండల వ్యవసాయ అధికారి మంజూరు చేస్తారు.భూమి యజమాని అయితే పట్టాదారు పుస్తకం బ్యాంకు అకౌంటు పాస్ బుక్ సరిపోతాయి. ఇతర వివరాల కోసం వ్యవసాయ అధికారిని గాని,సిబ్బందిని గాని అలాగే ఇన్సురెన్స్ జిల్లా మేనేజర్ 8912546466, కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ 9440115828 లకు కాల్ చేసి వివరాలు అడగవచ్చని తెలిపారు.

# వృక్షశాస్త్ర ఆచార్యులు గోవిందరాజారావు మృతి

## సంతాపం తెలిపిన ఆచార్యులు



విశాఖపట్నం: ఆంధ్ర విశ్వ విద్యాలయం వృక్షశాస్త్ర విభాగం విశ్రాంత ఆచార్యులు కె.గోవింద రాజారావు మృతి చెందారు. ఆయనకు బార్య సుబధ్ర, కుమారులు కె.విశ్వనాథ్, కె.ఉపేంద్రలు ఉన్నారు. ఆయన మృతికి విభాగ ఆచార్యులు సంతాపం వ్యక్తం చేశారు. విభాగానికి ఆయన చేసిన సేవలు నిరుపమానమని వృక్షశాస్త్ర విభాగ పూర్వ విభాగాధిపతి ఆచార్య ఓ.అనీల్ కుమార్ అన్నారు. విభాగాన్ని అభివృద్ధి చేయడానికి ఆయన ఎనలేని సేవలు అందిచారని గుర్తుచేసుకున్నారు.

# వసతి గృహాల మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్దంచేయండి

## జాయింట్ కలెక్టర్-2 రాజకుమారి ఆదేశాలు



కాకినాడ: సాఘిక సంక్షేమ,గురుకుల వసతి గృహాలు...పాఠశాలలు,వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్ధం మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్దం చేసి ఈ నెల 29లోగా అందజేయాలని జాయింట్ కలెక్టర్-2 జి.రాజకుమారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో జెసి-2మౌలిక వసతులకల్పనకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూసాంఘిక సంక్షేమ వసతి గృహాలు,ప్రీమెటరిక్58, కాలేజ్ హాస్టల్ విద్యార్థులకు30 ఉన్నాయని వీరికి అవసరమైన మౌలిక వసతులు, మరుగుదొడ్లు తదితర వసతులకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్దం చేసి సమర్పించాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు, దోమ తెరలు తదితర అన్ని వస్తువులు సమకూర్చుటకు సవివరంగా ప్రతిపాదనలు సిద్దం చేసి వెంటనే కలెక్టరేట్‌లో అందజేయాలని సూచించారు. అదేవిధంగా గురుకుల పాఠ శాలలు, వసతి గృహాలు19గాను2 నిర్మాణంలో ఉన్నాయని మిగిలిన 17కు ప్రతిపాదనలు సిద్దం చేసి ఇవ్వాలని సూచించారు.అలాగే బిసీ సంక్షేమ వసతి గృహాలు 34 ఉండగా వాటిలో బాలికలకు 22,బాలురుకు12ఉన్నాయని వాటి అవసరమైనవసతులు ప్రతిపాదనలుస్దిదం చేయాలని ఆమె సూచించారు.కెజిబివి పాఠశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్స్, వంట షెడ్లు ఉన్నవని వాటికి ప్రతిపాదనలు సిద్దంచేసి సమర్పిస్తామని ఎస్‌ఎస్‌ఎపిఓ తెలిపారు.అదేవిధంగా గిరిజన గురుకులు పాఠశాలలో వసతి గృహాలు 141 ఉన్నాయని వాటికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని టిడబ్ల్యూడిడిని జెసి-2 సూచించారు ప్రతిపాదనలు సమర్పించిన అసవసరమైన పనులు త్వరిత గతిన ప్రారంభించటకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జెసి-2 రాజకుమారి తెలిపారు.

ఈ సమావేశంలోసాంఘిక సంక్షేము సంచాలకులు ఎంఎస్. శోభారాణి, గురుకుల పాఠశాలల జిల్లా కో6ఆర్డినేటర్ టి.సుధారాణి,ఎస్‌ఎస్‌ఎపిఓ విజయభాస్కర్, మహిళా,శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సుఖ జీవన్‌బాబు, సిపిఓ రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల బంద్ విజయవంతం



భీమునిపట్నం: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్,ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు బంద్ విజయవంతం అయ్యింద ని ఎబివిపి జిల్లా కన్వీనర్ ఎల్. అచ్చిబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంద్ లో భాగంగా , ప్రభుత్వ ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్ డిగ్రీ కళాశాలను ఎబివిపి ఆధ్వర్యంలో మూసివేయించి, విద్యార్థులను బయటకు పంపించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొన్ని డిమాండ్లు చెప్పారు. ప్రభుత్వ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో ఖాళీ గా ఉన్న. డి .ఎల్ పోస్ట్ లను భర్తీ చేయాలని,ఎయిడెడ్ వ్యవస్థ కు అడ్డంగా ఉన్న జిఓ నంబర్ 35ను రద్దు చేయాలని, చేయాలని ,ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలో మెరుగైనమౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో సీట్ల సంఖ్యను పెంచి ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ లను భర్తీ చేయాలని, నిబంధనలు కు విరుద్ధంగా ప్రైవేట్ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ఈ బంద్ నిర్వహించినట్లు తెలిపారు.

# జిల్లా సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపిక



భీమునిపట్నం: స్థానిక ఆమేయా వరల్డ్ స్కూల్ లో విశాఖపట్నం జిల్లా సబ్ జూనియర్ షటింగ్ బాల్ బాల బాలికల జట్ల ఎంపికలు అధ్యక్షులు భానొజి రావు, కార్యదర్శి చరణ్ ఆధ్వర్యంలో జరిగాయి, ఎంపిక అయిన క్రీడాకారులు ఈ నెల 28 న మదనపల్లి చిత్తూరు జిల్లాలో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు, ఈ క్రీడలో మన జిల్లా మొదటిసారి ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. ఈ క్రీడ వాలీబాల్ ను పోలి ఉంటుందని అన్నారు . బాయ్స్ టీమ్ కోచ్ గా కాకతీయ పి ఈ టి కిరణ్ , గర్ల్స టీమ్ కోచ్ గా అమెయా స్కూల్ పి ఈ టీ స్వాతి వ్యవహరిస్తారని వారు తెలిపారు.

# "28న" బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

అమలాపురం: జనహిత మ్యాట్రిమోనీ విశాఖపట్నం వారి సారధ్యంలో ఈనెల 28 ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుండి 6గంటల వరకూ అమలాపురం(ముమ్మిడివరం గేటు) మాచిరాజు వారి వీధిలోని శ్రీ సర్వమంగళ ఉమారామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాగణంలో బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ ప్రతినిధులు కలగ భాస్కర రామారావు, ఆర్.వి.సత్యనారాయణలు తెలిపారు.అన్ని ప్రాంతాలవారు,అన్ని వయస్సుల వారు, విడాకులు పొందినవారు,వితంతువులు, కూడా ఈపరిచయవేదికలో పాల్గొని చక్కటి అనుకూలమైన వివాహసంబంధాలు కుదుర్చు కోవాలని వారు కోరారు. మరిన్ని వివరములకు 99494 13661,85558 06336,77027 24507 సెల్ నంబర్లును సంప్రదించాలని విజ్ఞప్తి చేసారు.

# ఇస్మార్ట్ శంకర్...నటీ నటుల సందడి



కాకినాడ: జ్ఞాపకాలు బదిలీతో నేరస్తుల ఆటకట్టించేందుకు రూపొందించిన కొత్త ప్రయోగంతో నిర్మించిన చిత్రం ఇస్మార్ట్ శంకర్ .మాస్ క్యారెక్టర్‌తో క్లాస్ మిక్స్ చేసినెగటివ్ యాంగిల్ నుంచి పోజిటివ్ యాంగిల్‌లోకి హీరోని చూపించిన చిత్రం ఇది.పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దక్కింది. ఈ సందర్భంగా విజయయాత్రను చేస్తూ కాకినాడ తిరుమల థియేటర్‌కు పూరిజగన్నాథ్ ,హీరోయిన్ నిధిఅగర్వాల్,ఇతర నటులు హాజరై సందడి చేశారు. తిరుమల థియేటర్ మేనేజర్, యాజమాన్యం సురేష్ ప్రొడక్షన్స్ ప్రతినిధులు,నటీ నటులకు హార్దిక స్వాగతం పలికారు. తెలంగాణ యాస ,ఆచార సంప్రదాయాలు బోనాల పండుగ ,చిత్రానికి హైలెట్‌గా నిలిచాయి. ఒక హత్యకు తీసుకున్న సఫారీతో జీవితంలో సెటిలైపోవచ్చు అన్న ఆశతో ప్రొఫెషనల్‌గా ఒక హత్యను చేసి హీరోయిన్ తో పరారీ లో ఉంటాడు హీరో. పోలీసులు వెతుకులాటలో జరిగిన గొడవలో హీరోయిన్ ను కోల్పోతాడు. పోలీసులకు చిక్కిన సంవత్సరం అనంతరం హీరో తనను హత్యకు ప్రేరేపించిన ముఠా కోసం ఒకవైపు, అదే ముఠాను పట్టుకునేందుకు సి బి ఐ ఏజెంట్ మరో వైపు వెతుకుతున్న ప్రయత్నం లో జరిగిన ఘర్షణలో లో ఇద్దరికి తీవ్ర గాయాలు అవుతాయి. సిబిఐ ఏజెంటు మరణించిన అనంతరం అతన్ని ప్రేమించిన సైంటిస్ట్‌నీ ఉపయోగించి జ్ఞాపకాల బదిలీ ఆపరేషన్‌ను చేయిస్తారు సిబిఐ అధికారులు.దాంతో క్రమంగా తన జ్ఞాపకాలను కోల్పోయిన శంకర్ సిబిఐ అధికారి నేరస్తులను ఎలా పట్టుకున్నాడో అనేది చిత్ర సారాంశం.చిత్రం ప్రథమార్థంలో రొమాంటిక్ మాస్ యాక్షన్ ఫైటింగ్‌లతో బోనాల తీర్థంతో సాగిన ఇస్మార్ట్ శంకర్ చిత్రం ద్వితీయార్థంలో చాలా సీరియస్‌గా కొనసాగి కుట్రదారులను పట్టుకోవడంతో సుఖాంతమవుతుంది.

# నలుగురు తెదేపా సభ్యులపై సస్పెన్షన్ వేటు

## ప్రతిపక్ష సభ్యుల నిరసన .. సభ నుంచి తెదేపా వాకౌట్

అమరావతి: ఏపీ శాసనసభ నుంచి మరో నలుగురు తెదేపా సభ్యులను స్పీకర్ తమ్మినేని సీతారాం సస్పెండ్ చేశారు. సభా కార్యకలాపాలకు అడ్డుతగులుతున్నారనే కారణంతో తెదేపా ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వాసుపల్లి గణేశ్‌కుమార్, వెలగపూడి రామకృష్ణ బాబు, బాల వీరాంజనేయ స్వామిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. నదీ జలాల పంపకంపై సభలో చర్చ జరుగుతున్న సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు నిరసనకు దిగారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగిస్తుండగా తెదేపా ఎమ్మెల్యేలు సభకు ఆటంకం కలిగించారు. దీంతో స్పీకర్ నలుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టిన నలుగురు తెదేపా సభ్యుల్ని సస్పెండ్ చేయాలంటూ శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రతిపాదించారు. వారంతా సభ నుంచి వెళ్లాలని స్పీకర్ సూచించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మార్షల్స్ సాయంతో వారిని బయటకు పంపించారు. గురువారం సభ ముగిసేవరకు స్పీకర్ ఈ నలుగురినీ సస్పెండ్ చేశారు.

సభ నుంచి తెదేపా వాకౌట్

ఏపీ శాసనసభ నుంచి వరుసగా మూడో రోజు తెదేపా ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృత సమస్యలపై మాట్లాడేం దుకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది.

## ఘనంగా పెన్‌స్కూల్ ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమం



మద్దిలపాలెం : గత 37 సంవత్సరాలుగా పెన్ స్కూలు క్రమశిక్షణ మరియు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడంలో కృతకృత్యులౌతున్నారని ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.వి. సుధాకర్, స్కూల్ చైర్‌పర్సన్ అనిత ఫెరీరా మరియు స్కూల్ వైస్ చైర్‌పర్సన్ తేజ్ ఫెరీరా పేర్కొన్నారు. మద్దిలపాలెంలోగల కళాభారతిలో ఘనంగా గురువారం సాయంత్రం పెన్‌స్కూల్ ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, స్కూల్ చైర్‌పర్సన్ అనిత ఫెరీరా మరియు స్కూల్ వైస్ చైర్‌పర్సన్ తేజ్ ఫెరీరా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు స్వాగతోపన్యాం చేస్తూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి నాయకత్వ లక్షణాలు మరియు సేవాతత్పరత అలవరచుకోవాలని హితవు పలికారు. అనంతరం ముఖ్య అతిదిగా విచ్చేసిన పి.వి. సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. చక్కగా చదువుకుంటే దేశబంగారు భవిష్యత్తులో మూలస్తంభాలు కాగలరని పేర్కొన్నారు. స్కూల్ వైస్ చైర్‌పర్సన్ తేజ్ ఫెరీరా మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా క్రీడలు మరియు ఇతర సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని తెలిపారు. అనంతరం డాబాగార్డెన్స్ మరియు అక్కయ్యపాలెం స్కూల్స్‌కి ఎంపిక కాబడిన స్కూల్ కెప్టెన్స్, స్కూల్ వైస్ కెప్టెన్స్, 4 హౌస్ కెప్టెన్స్, స్పోర్ట్స్ కెప్టెన్స్‌లకు బ్యాడ్జిలను ముఖ్య అతిధి మరియు స్కూల్ చైర్‌పర్సన్ అనిత ఫెరీరా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన చంద్రబాబు బృందం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్రబాబు వెంట కళా వెంకట్రావు, యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, అశోక్‌బాబు, చినరాజప్ప, డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులున్నారు.

## నేడు జగదీష్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి ...శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఉదయం 9 గంటలకు మళ్ల జగన్నాధం కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కెకెవి నారాయణరావు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కళా వెంకట్రావు, మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణతోపాటు జిల్లాలో టీడీపీ పార్టీకి చెందిన శాసన సభ్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ జెడ్పీటీసీలు, టీడీపీ గ్రామ వార్డు కమిటీ సభ్యులు ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమానులు తరలి రావాలని డాక్టర్ నారాయణరావు కోరారు.

## భారత్ - మయన్మార్‌ల నావికా సంబంధాలు మరింత బలం



రిపబ్లికన్ ఆఫ్ మయన్మార్ డిఫెన్స్ సర్వీసుల కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ జనరల్ మిన్ అంగ్ హ్లాంగ్ సహా 11 మంది డెలిగేట్ల తూర్పు నౌకాదళాన్ని సందర్శించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా వారు పలు నావికా సంబంధిత విషయాలు చర్చించనున్నారు. వీరి సందర్శన భారత్ - మయన్మార్‌ల నావికా సంబంధాలను మరింత బలపరచనుంది.



# విశాఖ ప్రజల దాహార్తిని తీర్చండి

**రిజర్వాయర్లకు జల కళ తీసుకురావాలి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలి**

**విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు**



అమరావతి : ఒకప్పుడు విశాఖ ప్రజల దాహార్తి తీర్చ డానికి మరియు ఆయకట్టు కోసం రిజర్వాయర్లు నిర్మించి ఇరిగిషన్ శాఖ నిర్వహణ చూసేవారని, విశాఖ నగరం శరవేగంగా అబివృద్ది చెందడం వలన, విశాఖపట్నంలో త్రాగు నీరు సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు ఇప్పటి వరకు ఇరిగేషన్ శాఖ పర్యవేక్షణలో ఉన్న, మేఘాద్రి గెడ్డ మరియు గంభీరం రిజర్వాయర్ నిర్వహణ, ముడసర్లోవ రిజర్వాయర్ మాదిరి జివిఎంసికి అప్పచెప్ప వలెనని, అదే విధంగా మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్‌లో నీటిమట్టం చాలా తక్కువగా ఉన్నపుడు పురుషోత్తపట్నం రిజర్వాయర్ నుండి తెచ్చేవారని, ఈమధ్య కాలంలో ఆ నీరు ఆపుచేయడం వలన మేఘాద్రిగెడ్డలో నీరు లేక విశాఖ ప్రజలు పెద్ద ఎత్తున నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, కావున ప్రభుత్వం వారు తొందరగా విశాఖ ప్రజలు దాహార్తి తీర్చే దిశగా అడుగులు వేయాలని గురువారం శాసనసభలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబు) కోరారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కె కె రాజు**



విశాఖపట్నం : 34వ వార్డు అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీలో పట్టణంలో నివసించే పేదప్రజల కోసం జరుగుతున్న ఇళ్ల నిర్మాణం ఆగిపోయింది.. విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వ యకర్త కె కె రాజు పర్యటించారు.. స్థానిక వైసీపీ నాయకులును, ప్రజలను కాంట్రాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.. కె కె రాజు స్పందించి పురపాలక శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన నిధులు మంజూరు అయ్యేలా చేస్తానని, నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పైడి రమణ, నగర కార్యదర్శి హరి పట్నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షులు సన్నీ, నానిబాబు, దుర్గ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

### విత్తనాల బంతులూ, గోళీలు చేద్దాం..

## ప్రాణవాయువునీ, భూగర్భ జలాలనూ పెంపొందిద్దాం

### గ్రీన్ క్లైమేట్ వ్యస్థాపకులు జె.వి.రత్నం



విశాఖపట్నం : విత్తనాల బంతులూ, గోళీలూ చేద్దాం, ప్రాణవాయువునీ, భూగర్భ జలాలనూ పెంపొద్దిద్దాం అని గ్రీన్ క్లైమేట్ వ్యస్థాపకులు జె.వి.రత్నం పిలుపునిచ్చారు. పర్యావరణ మార్గదర్శి వైశాఖి వ్యవస్థాపకులు డాక్టర్ సూరపనేని విజయకుమార్, గ్రీన్ క్లైమేట్ టీమ్‌లు సంయుక్తంగా గురువారం మద్దిలపాలెంలో గల జి.వి.ఎమ్.సి. పాఠశాలలో విద్యార్థులతో విత్తన బంతుల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మీ ప్రాంతంలో లభించే ఫలాలను ఆరగించండి. ఆ ఫలాలలోని విత్తనాలను ఆరబెట్టి దాయాలనీ, విత్తన బంతులూ, గోళీలూ తయారు చేయాలనీ ఈ సంస్థలు కోరుతున్నాయి. విత్తనాల సేకరణ, విత్తన బంతులూ, గోళీల తయారు చేయడానికి, దట్టమైన అడవులు లేని కొండ ప్రాంతంలో చల్లి సామాజిక వనాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. విశాఖ ఫిల్మ్ సొసైటి అధ్యక్షులు నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటాలనీ, ముందుగా అడవుల నరికివేత ఆపాలనీ కోరారు. అడవిలో ఏ జీవి అంతరించినా దాని దుష్ప్రభావం మానవాళి మీదే పడుతుంది. అన్ని జీవులకూ జీవించే హక్కు ఉంది. ఆ హక్కును మనం కాలరాయకూడదు. అడవుల సంరక్షణలో మీరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాం. ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ విత్తన బంతుల ఆవశ్యకతను, అవి ఎలా తయారు చేయాలనే అంశాలను వివరిస్తూ విద్యా సంస్థల్లోనూ, విశాఖ నగరమంతా ఈ విత్తనాల బంతులు తయారు చేసేందుకు అవసరమైన కార్యక్రమా న్ని చేపట్టడం జరిగింది. పిఎమ్‌వి కార్యదర్శి జె.రాజేశ్వరి మాట్లాడుతూ వేసవిలోనే కాదు సంవత్సరం పొడవునా పండే పండ్లను మనం ఆరగిస్తాం. ఆరగించే సమయంలో అందులో ఉండే గింజలను ఎక్కడికక్కడ పడవేయకుండా ఒక చోట ఆరబెట్టాలని కోరారు. అవి సమస్త జీవావరణానికీ ప్రాణవాయువును అందజేస్తాయి. పిఎమ్‌వి సభ్యురాలు జి.సుష్మ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 8897472088, 7382420996, 7207835806 నెంబర్లకు మీ పేరూ, వివరాలను నేరుగా లేదా ఎస్.ఎమ్.ఎస్ ద్వారా సంప్రదించ వలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మద్దిలపాలెం జి.వి.ఎమ్.సి. పాఠశాల ఉపాధ్యాయులు వరలక్ష్మి, పిఎమ్‌వి కార్యకర్త జి.దేవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో మేము సైతం..



*గ్రేటర్ విశాఖ 38వ వార్డు మురళీనగర్‌లో ఉన్న బచపన్ స్కూల్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా పట్టాభిరెడ్డి గార్డెన్స్, మురళీనగర్, అయ్యప్పనగర్ పలు ప్రాంతాలలో ప్ల కార్డులు పట్టుకుని ప్రిన్సిపాల్ తులసి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, ప్రభావతి, ఉష, ఉమ తదితరులు పాల్గొన్నారు.*

## ధోని ఆర్మీ సేవలు కశ్మీర్ లోయలో!

న్యూఢిల్లీ : టీమిండియా సీనియర్ ఆటగాడు ఎంఎస్ ధోని రెండు నెలల పాటు సైన్యంలో సేవలందించాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ప్రపంచకప్ ముగిసిన అనంతరం దేశ రక్షణకు అహర్నిశలు శ్రమించే సైన్యం విధుల్లో తానూ భాగం కావాలని ఈ మిస్టర్ కూల్ నిర్ణయించుకున్నాడు. దీనిలో భాగంగా లెఫ్టినెంట్ కల్నల్ హోదా కలిగిన ధోని జులై 31 నుంచి ఆగస్ట్ 15 వరకు కశ్మీర్ లోయలో సేవలందించనున్నాడు. దీనికి సంబంధించి ఆర్మీ ఓ ప్రకటన విడుదల చేసింది. కశ్మీర్ లోయలోని సైనికులతో కలిసి పెట్రోలింగ్, గార్డ్, పోస్ట్ గార్డ్ డ్యూటీలను ధోని నిర్వర్తించనున్నాడని అధికారులు తెలిపారు.









VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com